1st Year
Happy Work Anniversary.

షణ్ముఖ
SHANMUKHAVELUGU
RNI : APTEL / 2023 / 89152
# వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక

Good for Health
Best for Readers

సంపుటి : 2 సంచిక : 265 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ బుధవారం 03 సెప్టెంబర్ 2025 పేజీలు 8 : వెల 3/-ఒంగోలు

VOLUME : 02 ISSUE : 265 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Wednesday 03 September 2025 PAGES : 8 PRICE : 3/-

## థాంక్స్ చిన్నన్నయ్యా.. మీరిచ్చిన ఆ పుస్తకమే నాలో ప్రేరణ నింపింది: పవన్



(షణ్ముఖ వెలుగు, అమరావతి,సెప్టెంబర్ 02)

తన పుట్టిన రోజు సందర్భంగా జనసేన అధినేత, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌కు శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి. తనను విష్ చేస్తున్న ప్రముఖులందరికీ పవన్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా తన సోదరుడు నాగబాబు పెట్టిన పోస్టుకు పవన్ ఆసక్తికరంగా స్పందించారు. -మిగతా 2లో

## సొంత పార్టీ కార్యకర్తలను కలిసేందుకు వీఐపీ పాసులా?..

### జగన్ తీరుపై లోకేశ్ సెటైర్లు



(షణ్ముఖ వెలుగు, అమరావతి,సెప్టెంబర్ 02)

తన సొంత నియోజకవర్గం పులివెందుల పర్యటనలో వైకాపా కార్యకర్తలకు మాజీ సీఎం వైఎస్ జగన్ వీఐపీ పాసులు జారీ చేయడంపై మంత్రి లోకేశ్ ఎక్స్ వేదికగా వ్యంగ్యాస్త్రాలు విసిరారు. "ఓరి నీ పాసుగాల! సినిమా ఫంక్షన్లకు వీఐపీ పాసులు విన్నాం గానీ.. సొంత -మిగతా 2లో

## దేశ వ్యతిరేక చర్యలకు పాల్పడిన విదేశీయులకు భారత్‌లోకి నో ఎంట్రీ



(షణ్ముఖ వెలుగు,ఢిలీ,సెప్టెంబర్ 02)

దేశ వ్యతిరేక చర్యలకు పాల్పడిన విదేశీయులు భారత్‌లోకి రాకుండా అడ్డుకునేందుకు చర్యలు చేపట్టాలని కేంద్రం ఆదేశాలు జారీ చేసింది. గతంలో భారత్‌కు వచ్చి.. గూఢచర్యం, అత్యాచారం, హత్య, ఉగ్రవాద చర్యలు, నిషేధిత సంస్థలలో సభ్యులుగా ఉండటం, మాదకద్రవ్యాల అక్రమ రవాణా వంటి ఆరోపణలపై దోషులుగా తేలి.. వారి దేశాలకు వెళ్లిపోయిన విదేశీయులపై ఈ చర్యలు తీసుకోవాలని సూచించింది. అటువంటి వారు తిరిగి భారత్‌లోకి ప్రవేశించకుండా రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలు చర్యలు చేపట్టాలని కేంద్ర హోంశాఖ ఆదేశించింది. అలాంటి వారిని గుర్తిస్తే వారిని నిర్బంధించాలని పేర్కొంది. ఇటీవల ప్రవేశపెట్టిన ఇమ్మిగ్రేషన్ ఫారినర్స్ చట్టం (2025) ప్రకారం దేశవ్యతిరేక చర్యల కు పాల్పడిన విదేశీయులను గుర్తించి.. వారిని అదుపులోకి తీసుకునేందుకు వీలుగా ప్రత్యేక హోల్డింగ్ సెంటర్లు లేదా నిర్బంధ శిబిరాలను ఏర్పాటు చేయాలని ఉత్తర్వుల్లో పేర్కొంది.

ఈ విషయంలో సరిహద్దు రక్షణ దళాలు, కోస్ట్ గార్డులు కూడా బాధ్యత తీసుకోవాలని హోంమంత్రిత్వ శాఖ ఆదేశించింది. సరిహద్దుల వద్ద భారత్‌లోకి ప్రవేశించడానికి ప్రయత్నించే అక్రమ వలసదారులను నిరోధించడానికి చర్యలు తీసుకోవాలని పేర్కొంది. అంతే కాకుండా భారత్‌లో ఉద్యోగం చేయడానికి చెల్లుబాటు అయ్యే వీసా ఉన్న విదేశీయులు ఇక్కడి పౌర అధికారుల అనుమతి లేకుండా విద్యుత్, నీరు, పెట్రోలియం వంటి వాటికి సంబంధించిన ప్రైవేటు ఉద్యోగాల్లో -మిగతా 2లో

## కష్టకాలంలోనూ కలిసే ఉన్నాం

మన బంధం ప్రాంతీయ సుస్థిరతకు మూలస్తంభం: మోదీ

భారత ప్రధానిని తన కారులో తీసుకువెళ్లిన పుతిన్

అందులోనే ముప్పావుగంట ఏకాంత భేటీ

భారత్‌తో అనుబంధం పార్టీలకు అతీతమన్న రష్యా అధినేత

ఒకే వేదికపై భారత్, చైనా, రష్యా సారథులు



షాంఘై సహకార సంస్థ సదస్సు నుంచి హోటల్‌కు రష్యా అధ్యక్షుడు పుతిన్ కారులో వెళ్తున్న ప్రధాని మోదీ

(షణ్ముఖ వెలుగు,ఢిలీ,సెప్టెంబర్ 02)

అత్యంత కష్టకాలంలోనూ భారత్-రష్యా కలిసే ఉన్నాయని భారత ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. ఎలాంటి పరిస్థితుల్లోనూ ఇరు దేశాలూ భుజంభుజం కలిపి నడిచాయన్నారు. ప్రాంతీయంగానే కాకుండా ప్రపంచవ్యాప్త సుస్థిరతకు రెండు దేశాల మధ్య భాగస్వామ్య బంధం మూలస్తంభంగా నిలుస్తుందని చెప్పారు. షాంఘై సహకార సంస్థ (ఎస్‌సీవో) సదస్సులో పాల్గొనడానికి చైనాలోని తియాన్‌జిన్‌కు చేరుకున్న మోదీ, రష్యా అధ్యక్షుడు పుతిన్ సోమవారం ఆ కార్యక్రమం ముగిశాక విడిగా భేటీ అయ్యారు. భారత్‌పై అమెరికా విధించిన సుంకాలు, ఉక్రెయిన్ యుద్ధం, పుతిన్‌తో ఇటీవల ట్రంప్ భేటీ వంటి పరిణామాల నేపథ్యంలో వీరి చర్చలు ఆసక్తి రేకెత్తించాయి. భారత్-రష్యా అనేక దశాబ్దాలుగా ప్రత్యేక స్నేహబంధం కొనసాగిస్తున్నాయని, ఇవి ఇంకా అభివృద్ధి చెందడానికి తాజా భేటీ పునాది వేస్తుందని పుతిన్ పేర్కొన్నారు. ఇరుదేశాల బంధాలు రాజకీయాలకు పూర్తిగా అతీతమన్నారు.

### 10 నిమిషాలు నిరీక్షించి.. తోడ్కొని వెళ్లి..

మోదీ, పుతిన్ ఒకే కారులో హోటల్ వరకు ప్రయాణిస్తూ ముచ్చటించుకున్నారు. మోదీని కారులోకి తోడ్కొని వెళ్లేందుకు పుతిన్ పది నిమిషాలు నిరీక్షించారు. పావుగంటలోనే హోటల్‌కు చేరిన ఇద్దరు నేతలు కారు నుంచి కిందికి దిగకుండా చాలాసేపు లోపలే కూర్చొన్నారు. వారు ముప్పావుగంటసేపు ఏకాంతంగా మాట్లాడుకున్నారని క్రెమ్లిన్ అధికార -మిగతా 2లో

# ఏపీలో ప్రతి 50 కిలోమీటర్లకు ఒక పోర్టు ఉండేలా చూస్తాం

(షణ్ముఖ వెలుగు, అమరావతి,సెప్టెంబర్ 02)

ఆంధ్రప్రదేశ్‌లో లాజిస్టిక్ అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. గ్లోబల్ ఫోరం ఫర్ సస్టెయినబుల్ ట్రాన్స్‌ఫర్మేషన్ ఆధ్వర్యంలో విశాఖ నోవాటెల్‌లో ఏర్పాటు చేసిన ఈస్ట్ కోస్ట్ మారీటైమ్ లాజిస్టిక్స్ సమ్మిట్‌లో సీఎం పాల్గొన్నారు. స్వర్ణాంధ్ర - 2047 లక్ష్యాలలో భాగంగా ఏపీని గ్లోబల్ లాజిస్టిక్స్ హబ్‌గా తీర్చిదిద్దే అంశంపై చంద్రబాబు పారిశ్రామిక ప్రతినిధులతో చర్చించారు. "దక్షిణాదిలో ఏపీ నెంబర్‌వన్ రాష్ట్రంగా మారుతుంది. భవిష్యత్తులో రోడ్లు, రైలు, సముద్రం, ఎయిర్ లాజిస్టిక్స్ పెరుగుతాయి. రోడ్ల అనుసంధానం జరిగినట్లు నదులను కూడా కలపాలి. ఇవాళ ఇళ్లపైనే విద్యుదుత్పత్తి చేసుకుంటున్నాం. గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి పెరిగేలా అనేక చర్యలు చేపట్టాం. ఏఐ, క్వాంటమ్ వ్యాలీ పరిధి రోజు రోజుకూ పెరుగుతోంది. డ్రోన్లు, రోబోటిక్స్, ఐవోటీ, సెన్సార్స్‌ను వాడుకుంటున్నాం. ప్రతిరంగంలోనూ స్పష్టమైన సమాచారం ఉంది. రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌ను ప్రారంభించాం. వన్ ఫ్యామిలీ.. వన్ ఆంట్రపెన్యూర్.. అనేది నా లక్ష్యం. నీటి భద్రత విషయంలో అనేక సమస్యలు ఉన్నాయి. దేశంలో నదుల అనుసంధానం చేపట్టాలని ఎప్పటినుంచో కోరుతున్నా. గంగా నుంచి కావేరీ వరకు నదులను అనుసంధానం చేయాలి.



ఏపీకి 1,053 కి.మీ తీరప్రాంతం ఉంది. ఇది మనకు పెద్ద ఆస్తి. ప్రస్తుతం బల్క్ రూపంలోనే 90శాతం కార్గో రవాణా చేస్తున్నాం. ఎయిర్ కార్గో ద్వారా వేగంగా సరకులు పంపిణీ చేయవచ్చు. రైలు కనెక్టివిటీలో ఏపీ చాలా అనుకూలంగా ఉంది. లాజిస్టిక్స్ విషయంలో ఈస్ట్‌కోస్ట్‌లో మనదే అగ్రస్థానం కావాలి. ఇప్పటికే మనకు 6 పోర్టులున్నాయి.. మరికొన్ని పోర్టులు నిర్మాణ దశలో ఉన్నాయి. 2046 నాటికి పోర్టులన్నీ పూర్తయ్యేలా ప్రణాళికలు సిద్ధం చేశాం. ప్రతి 50 కి.మీ దూరానికి ఒక పోర్టు ఉండేలా చూస్తాం. ఫార్మా, ఆక్వా ఉత్పత్తుల ఎగుమతిలో ఏపీదే అగ్రస్థానం. వ్యవసాయ ఉత్పత్తుల -మిగతా 2లో

## సైనిక పరేడ్‌కు చైనా సై




(షణ్ముఖ వెలుగు,ఢిలీ,సెప్టెంబర్ 02)

షాంఘై సహకార సదస్సుతో ప్రపంచదేశాల దృష్టిని ఆకర్షించిన చైనా .. తాజాగా తన సైనిక శక్తిని చాటుకునేందుకు సిద్ధమైంది. అత్యాధునిక యుద్ధ విమానాలు, క్షిపణులు, అధునాతన వార్‌ఫేర్ హార్డ్‌వేర్ ప్రదర్శించేందుకు సన్నాహాలు పూర్తి చేసింది. వివిధ దేశాల అధినేతలు హాజరు కానున్న సెప్టెంబర్ 3నాటి 'విక్టరీ డే' వేడుకల్లో వీటిని ప్రపంచం ముందు మరోసారి ఆవిష్కరించేందుకు ఏర్పాట్లు చేసింది.

రెండో ప్రపంచ యుద్ధంలో జపాన్‌పై విజయానికి గుర్తుగా చైనా ఏటా విక్టరీ డే వేడుకలు జరుపుకుంటోంది. సెప్టెంబర్ 3న తియానన్‌మెన్ స్క్వేర్‌లో నిర్వహించనున్న 80వ వార్షికోత్సవానికి 26 దేశాలకు చెందిన అధినేతలు రానున్నారు. రష్యా అధ్యక్షుడు పుతిన్ , ఉత్తర కొరియా నేత కిమ్ జోంగ్ ఉన్, ఇరాన్, మలేసియా, మయన్మార్, మంగోలియా, ఇండోనేసియా, జింబాబ్వే సహా పలు దేశాల నేతలు హాజరుకానున్నారు. పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్, పాక్ ఆర్మీ చీఫ్ ఆసిమ్ మునీర్, నేపాల్ ప్రధాని కేపీ శర్మ ఓలీ, మాల్దీవుల అధ్యక్షుడు మహమ్మద్ -మిగతా 2లో

## భారత్ - రష్యా సంబంధాలు భేష్.. పాక్ ప్రధాని షరీఫ్



(షణ్ముఖ వెలుగు,ఢిలీ,సెప్టెంబర్ 02)

భారత్‌పై ఎప్పుడూ విషం చిమ్మే పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ నోటి వెంట ఎట్టకేలకు ఓ మంచి మాట వచ్చింది. భారత్, రష్యా మధ్య సంబంధాలు బాగున్నాయని, వాటిని గౌరవిస్తున్నట్లు పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ తెలిపారు. షాంఘై సహకార సదస్సు లో పాల్గొనేందుకు చైనావెళ్లిన షరీఫ్ రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో భేటీ అయ్యారు. ఇరుదేశాల మధ్య ద్వైపాక్షి సంబంధాలపై చర్చించారు. ఈ సందర్భంగా భారత్‌తో సంబంధాల అంశం చర్చకు రాగా.. ఇరుదేశాల మైత్రిని షెహబాజ్ కొనియాడారు. మాస్కోతో పాకిస్థాన్ బలమైన సంబంధాలను కోరుకుంటున్నట్లు ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ఇది ప్రాంతీయ అభివృద్ధి, శ్రేయస్సుకు బాటలు వేస్తుందని అన్నారు. పుతిన్‌ను డైనమిక్ నాయకుడిగా కొనియాడిన షరీఫ్.. ఆయనతో కలసి పని చేయాలనుకుంటున్నట్లు చెప్పారు. రెండో ప్రపంచ యుద్ధంలో జపాన్‌ను ఓడించి 80 ఏళ్లు పూర్తయిన సందర్భంగా చైనా నిర్వహిస్తున్న భారీ పరేడ్‌లో షెహబాజ్‌తోపాటు పుతిన్ పాల్గొననున్నారు. చైనా పర్యటనలో ఉన్న పుతిన్.. ఆ దేశ అధ్యక్షుడు జిన్ పింగ్‌తోపాటు, స్లోవేకియా ప్రధాని రోబెర్ట్ ఫికో తదితర ముఖ్య నేతలతో భేటీ అయ్యారు. -మిగతా 2లో

## రాష్టంలో ఐదేళ్లపాటు రైతులను ఇబ్బదిపెట్టింది ఎవరు?

(షణ్ముఖ వెలుగు, అమరావతి,సెప్టెంబర్ 02)

రైతుల పట్ల కొందరు మొసలి కన్నీరు కారుస్తున్నారు.. రాష్ట్రంలో ఐదేళ్లపాటు రైతులను అనేక ఇబ్బందులు పెట్టింది ఎవరని ఏపీ వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు ప్రశ్నించారు. వ్యవసాయశాఖపై సీఎం చంద్రబాబు సమీక్ష అనంతరం సచివాయలంలో ఏర్పాటు చేసిన మీడియా



సమావేశంలో ఆయన మాట్లాడారు. రైతులకు ఎలాంటి సమస్య వచ్చినా వెంటనే స్పందించామని గుర్తు చేశారు. "మిర్చి రైతులకు సమస్య వస్తే వెంటనే కేంద్రమంత్రితో సీఎం మాట్లాడారు. ఆహార పంటలు నష్టపోయినప్పుడు ప్రభుత్వాలు ఆదుకోవడం మామూలే. వాణిజ్య పంటల రైతులను కూడా ఆదుకున్న ప్రభుత్వం మాదే. పచ్చి అబద్ధాలు మాట్లాడే ప్రతిపక్ష పార్టీ ఈ రాష్ట్రంలో ఉన్నందు.. వాస్తవాలు మీడియానే ప్రజలకు తెలియజేయాలి" అని అచ్చెన్నాయుడు అన్నారు.

## డెడ్‌లైన్స్ పనిచేయవు: అమెరికాతో వాణిజ్య చర్చలపై గోయల్

(షణ్ముఖ వెలుగు,ఢిలీ,సెప్టెంబర్ 02)

పరస్పరం ప్రయోజనకరమైన ఒప్పందాలకు తాము సిద్ధమని భారత వాణిజ్యశాఖ మంత్రి పీయూశ్ గోయల్ అన్నారు. అమెరికాతో వాణిజ్య చర్చలవిషయంలో ప్రతిష్టంభన నెలకొన్న తరుణంలో మంత్రి స్పందించారు. డెడ్‌లైన్స్ పనిచేయవని తేల్చిచెప్పారు.



"డెడ్‌లైన్స్ పెట్టుకొని మేం వాణిజ్య ఒప్పందాలపై ఎన్నడూ చర్చలు జరపబోం. ఇరువర్గాలకు ప్రయోజనం చేకూర్చే వాణిజ్య ఒప్పందం కోసం మేం ఎల్లప్పుడూ చర్చలకు సిద్ధమే" అని పరిశ్రమ వర్గాలతో జరిగిన కార్యక్రమంలో గోయల్ వెల్లడించారు. మార్చిలో మొదలైన -మిగతా 2లో

## రాహుల్ గాంధీ ప్రధాని కావాలని ఆకాంక్షించిన వైయస్సార్

### ఆశయ సాధనకు పాటుపడతాం!

### జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ సైదా

### వైయస్ 16వ వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళులర్పించిన కాంగ్రెస్ శ్రేణులు






**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టంబర్ 2)**

అపర భగీరధుడు, జల యజ్ఞం ప్రదాత, సంక్షేమ, అభివృద్ధి ప్రదాత రాహుల్ గాంధీ ప్రధాని కావాలని తన చివరి శ్వాస వరకు పరి తపించిన స్వర్గీయ వైయస్ రాజశేఖర్‌రెడ్డి ఆశయ సాధన కు కాంగ్రెస్ పార్టీ పాటుపడుతుందని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ సైదా అన్నారు. స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి 16 వర్ధంతి సందర్భంగా నేడు ఒంగోలు జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వై.యస్. చిత్రపటనికి పూలమాలేసి ఘనంగా నివాళులు అర్పించారు. అలాగే చర్చి సెంటర్లోని వైయస్ విగ్రహానికి పుష్పాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు షేక్ రసూల్, గోరంట్ల కోటేశ్వరరావు, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ మైనార్టీ డిపార్ట్మెంట్ వైస్ చైర్మన్ మహమ్మద్ రఫీ అహ్మద్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిలు విరిగినేని వెంకట నరసయ్య, షేక్ రవోఫ్, జిల్లా కిషన్ కాంగ్రెస్ అధ్యక్షులు కొండ్రు గుంట సుబ్బారావు, జిల్లా ఐఎన్టియుసి అధ్యక్షులు ఉంగరాల శీను, జిల్లా బీసీ సెల్ ఉపాధ్యక్షులు కోటేశ్వరరావు, జిల్లా సంస్థాగత ఎన్నికల కంట్రోల్ బోర్డ్ సభ్యులు కందుల కృష్ణ బాబు, ఇతర కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యక్రమంలో పాల్గొని ఘనంగా నివాళులర్పించారు.

## గిద్దలూరులో ఘనంగా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు

### కేక్ కట్ చేసి అభిమానులకు తినిపించిన ఎమ్మెల్యే ముత్తుముల





**(షణ్ముఖ వెలుగు, గిద్దలూరు, సెప్టంబర్ 2)**

గిద్దలూరు పట్టణంలోని అన్న క్యాంటిన్ వద్ద మంగళవారం ఏపీ డిప్యూటీ సీఎం కొణిదెల పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు గిద్దలూరు జనసేన ఇన్చార్జ్ బెల్లంకొండ సాయిబాబు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా గిద్దలూరు ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి పాల్గొని కేక్ కట్ చేసి అభిమానులకు, జనసేన నాయకులకు, కూటమి శ్రేణులకు తినిపించారు. రాష్ట్ర శ్రేయస్సు కోసం నడుం బిగించి, సీఎం చంద్రబాబుతో పాటు తన వంతు కృషి చేస్తున్న ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌కి గిద్దలూరు నియోజకవర్గ ప్రజల తరుపున పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో దుష్ట పాలనను అంతమొందించేందుకే పవన్ కళ్యాణ్ కూటమి ప్రభుత్వంతో జతకట్టారని అన్నారు. రాష్ట్రాన్ని సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ లు కృష్ణార్జునుల్లాగా పరిపాలిస్తున్నారని అన్నారు. రాష్ట్ర భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని మరో 15 సంవత్సరాల పాటు కలిసికట్టుగా ఉంటామని డిప్యూటీ సీఎం ముక్కుసూటిగా చెప్పారన్నారు. పవన్ కళ్యాణ్ ఒక శక్తి అని అతను చాలా ముక్కుసూటి మనిషి అని ఎమ్మెల్యే కొనియాడారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు మండల జనసేన అధ్యక్షులు అనరాజుల రాజశేఖర్, జనసేన వీర మహిళ అనరాజుల దుర్గ, జిల్లా నాయకులు లంకా నరసింహారావు, ఉదయగిరి మల్లిఖార్జునరావు, గజ్జలకొండ నారాయణ, కాల్వ బాల రంగయ్య, గిద్దలూరు మున్సిపల్ చైర్మన్ పాముల వెంకట సుబ్బయ్య, మార్కెట్ యార్డ్ చైర్మన్ బైలడుగు బాలయ్య, సొసైటీ బ్యాంకు చైర్మన్ దుత్తా బాల ఈశ్వరయ్య, పట్టణ తెలుగుదేశం అధ్యక్షులు సయ్యద్ శానేషావలి, పట్టణ కౌన్సిలర్లు, కో ఆప్షన్ మెంబర్లు, కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

మొదటి పేజీ తరువాయి

## ఏపీలో ప్రతి 50 కిలోమీటర్లకు ఒక పోర్టు ఉండేలా చూస్తాం

ఎగుమతిలోనూ మంచి వృద్ధి సాధిస్తున్నాం. మన పోర్టుల అభివృద్ధికి సహజసిద్ధ వనరులు ఉన్నాయి. షిప్‌బిల్డింగ్ విషయంలో మనదేశం చాలా వెనుకబడి ఉంది" అని సీఎం చంద్రబాబు అన్నారు. ఎయిర్‌కార్గో వసతులు అభివృద్ధి చేయాలని ఈ సందర్భంగా లాజిస్టిక్ సంస్థల ప్రతినిధులు కోరారు. ఈ సమ్మిట్‌లోనే ఎయిర్‌కార్గో ఫోరమ్ ఇండియా లోగోను సీఎం ఆవిష్కరించారు. దాదాపు 20 కంపెనీల సీఈవోలు సదస్సులో పాల్గొన్నారు.

## థాంక్స్ చిన్నన్నయ్యా.. మీరిచ్చిన ఆ పుస్తకమే నాలో ప్రేరణ నింపింది: పవన్

"హృదయపూర్వక ధన్యవాదాలు చిన్నన్నయ్యా. మీరు' లా' చదివే సమయంలో బహుమతిగా ఇచ్చిన నానీ పాల్కివాలా గారు రచించిన 'We The Nation'అనే పుస్తకం నాలో రాజకీయ చైతన్యాన్ని కలిగించడానికి ప్రేరణగా నిలిచింది. ఎమ్మెల్సీగా, జనసేన ప్రధాన కార్యదర్శిగా ప్రజా జీవితంలో మీ సేవలు విజయవంతంగా కొనసాగాలని ఆకాంక్షిస్తున్నాను" అని పేర్కొన్నారు.

**నా జీవితానికి మార్గదర్శి నువ్వే అన్నయ్యా..**

చలనచిత్ర రంగంలో అగ్రనటుడిగా, ప్రజా జీవితంలో జనసేనానిగా, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రిగా ప్రజలకు నిరంతర సేవలందిస్తున్న కల్యాణ్‌బాబుకి జన్మదిన శుభాకాంక్షలు అంటూ సినీ అగ్రకథానాయకుడు చిరంజీవి అభినందించారు. ప్రజా సేవలో చూపుతున్న అంకితభావం చిరస్మరణీయమంటూ కొనియాడారు. ప్రజలందరి ఆశీస్సులతో, అభిమానంతో నిండునూరేళ్లు ఆయురారోగ్యాలతో ప్రజలకు మార్గదర్శకుడిగా నిలవాలని ఆశీర్వదిస్తూ చిరంజీవి పెట్టిన పోస్టుపై పవన్ స్పందించారు. "నా జీవితానికి మార్గదర్శి, తండ్రి సమానులైన అన్నయ్య, పద్మ విభూషణ్ చిరంజీవికి మనస్ఫూర్తిగా ధన్యవాదాలు. మీ ఆశీస్సులు, ప్రేమాభిమానాలు, పుట్టినరోజు శుభాకాంక్షలు ఎంతో ఆనందం కలిగించాయి. సమాజానికి ఏదైనా చేయాలని, మీరు నేర్పిన సేవా గుణమే ఈరోజు జనసేన పార్టీ ద్వారా ప్రజలకు సేవ చేసేందుకు స్ఫూర్తినిచ్చింది. మీరు సంపూర్ణ ఆయురారోగ్యాలతో ఉండాలని, ఎల్లప్పుడూ నాతో పాటుగా కోట్లాది మందికి మార్గదర్శకుడిగా నిలవాలని కాంక్షిస్తున్నాను.. మీ తమ్ముడు" అని సమాధానమిచ్చారు.

## సొంత పార్టీ కార్యకర్తలను కలిసేందుకు వీఐపీ పాసులా?..

నియోజకవర్గంలో సొంత పార్టీ కార్యకర్తలను కలవడానికి వీఐపీ పాసులు ఏందయ్యా? ఎప్పుడూ వినలే..! చూడలే..!" అంటూ జగన్ తీరును ఎండగట్టారు.

**అసలేం జరిగిందంటే..!**

ఇటీవల జడ్పీటీసీ ఉప ఎన్నికల్లో ఘోర ఓటమి తర్వాత జగన్ తన సొంత నియోజకవర్గం పులివెందులకు మొదటిసారి వచ్చారు. ఈ సందర్భంగా అక్కడి ప్రజలను కలవడానికి వీఐపీ పాసులు జారీ చేయించారు. ఈ పరిణామం పలువురిని విస్మయానికి గురిచేసింది. తండ్రి వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతి కార్యక్రమంలో పాల్గొనేందుకు జగన్ సోమవారం పులివెందుల వచ్చారు. కొందరు కార్యకర్తలను మాత్రమే మాజీ ముఖ్యమంత్రి కలుసుకున్నారు. పాసులున్న వ్యక్తులనే భద్రతా సిబ్బంది అనుమతించడం, గతంలో ఎన్నడూలేని విధంగా కొత్త పద్ధతిని ప్రవేశపెట్టడంపై ఆ పార్టీ నేతలు, కార్యకర్తలు కంగుతిన్నారు. భద్రతా సిబ్బందితో పలువురు వాగ్వాదానికి దిగారు.

## దేశ వ్యతిరేక చర్యలకు పాల్పడిన విదేశీయులకు భారత్‌లోకి నో ఎంట్రీ

చేరకూడదని షరతు పెట్టింది. కేంద్ర ప్రభుత్వ అనుమతి లేకుండా పర్వతారోహణ యాత్రలు సైతం చేపట్టొద్దని సూచించింది. అఫ్గానిస్థాన్, చైనా, పాకిస్థాన్‌లలో జన్మించిన విదేశీయులకు భారత్‌లోని అరుణాచల్ ప్రదేశ్, మణిపుర్, మిజోరాం, నాగాలాండ్, సిక్కిం, ఉత్తరాఖండ్, లడఖ్, హిమాచల్ ప్రదేశ్, రాజస్థాన్, జమ్మూ కశ్మీర్‌లోని కొన్ని ప్రాంతాల్లో ప్రవేశం నిషిద్ధమని తెలిపింది. అవి సున్నితమైన సరిహద్దు ప్రాంతాలు కాబట్టి ఈ చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపింది.

## కష్టకాలంలోనూ కలిసే ఉన్నాం

ప్రతినిధి దిమిత్రి పెస్కోవ్ తెలిపారు. పుతిన్‌తో కారు ప్రయాణం ఫొటోను మోదీ 'ఎక్స్'లో పంచుకున్నారు. 'మా ఇద్దరి మధ్య చర్చలు ఎప్పుడూ వివేకంతో జరుగుతాయి. ఈసారీ అద్భుతంగా సాగింది' అని ఆయన పేర్కొన్నారు. కొన్ని కీలకాంశాలపై వీరు కారులో మాట్లాడుకుని ఉంటారని రష్యాలోని వర్గాలు భావిస్తున్నాయి. పేరుకు అది కారే అయినా ఇంట్లో సౌకర్యవంతమైన గదిలో ఉన్నట్లే ఉంటుందని తెలిపాయి. అమెరికా అధ్యక్షుడు వాడే 'బీస్ట్'లా పుతిన్ వాడే ఆరస్ లిమోసీన్ కారులో భద్రతపరంగా అనేక వ్యవస్థలు ఉంటాయి. తుపాకీ గుళ్లను, బాంబుదాడులను, క్షిపణులను తట్టుకోగలదు. రసాయన దాడి నుంచి రక్షించేందుకు ప్రత్యేక సౌకర్యాలున్నాయి. సదస్సు ప్రారంభ సమయంలో పుతిన్‌ను మోదీ ఆత్మీయంగా పలకరించారు. ఆలింగనం చేసుకున్నారు.

**రష్యా అధ్యక్షుడు పుతిన్, చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్‌లతో మోదీ మాటామంతీ ఉక్రెయిన్ యుద్ధాన్ని త్వరగా ముగించాలి**

ద్వైపాక్షిక చర్చల్లో ఉక్రెయిన్ యుద్ధం ప్రస్తావనకు వచ్చింది. యుద్ధాన్ని వీలైనంత త్వరగా ముగించాల్సిందిగా మానవత్వ పిలుపు ఇస్తున్నట్లు మోదీ తెలిపారు. డిసెంబరులో పుతిన్‌ను స్వాగతించేందుకు భారత్‌లోని 140 కోట్లమంది ఆత్రుతగా ఎదురు చూస్తున్నారని చెప్పారు. ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీకి, మోదీకి మధ్య రెండ్రోజుల క్రితం జరిగిన ఫోన్ సంభాషణ సారాంశాన్ని పుతిన్‌కు భారత ప్రతినిధి బృందం వివరించింది. అమెరికా సుంకాలపై అధికారిక ప్రకటనలో ప్రస్తావన లేకపోయినా దానిపై మోదీ, పుతిన్‌లు కారులోనే మాట్లాడుకున్నట్లు తెలుస్తోంది.

**షెహబాజ్‌ను పట్టించుకోని భారత ప్రధాని మోదీ**

సదస్సులో ఒకే వేదికపై మోదీ, పుతిన్, చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ చిరునవ్వులు చిందిస్తూ కనిపించారు. ఆపరేషన్ సిందూర్ తర్వాత మొదటిసారిగా ఈ సదస్సులో భారత్, పాక్ ప్రధానులు ఎదురుపడిన దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. మోదీ, పుతిన్ మాట్లాడుకుంటూ కలిసి వెళ్తుండగా పాక్ ప్రధాని షెహబాజ్ అక్కడే నిల్చున్నప్పటికీ.. మోదీ పట్టించుకోకుండా, పలకరించకుండా వెళ్లిపోయిన దృశ్యాలు బయటకొచ్చాయి. చాలా సందర్భాల్లో పాక్ ప్రధానికి దూరంగా మోదీ ఉన్నారు.

## సైనిక పరేడ్‌కు చైనా సై

మొయిజ్జూలు కూడా పరేడ్‌ను వీక్షించనున్నారు. దీనికోసం కిమ్ కూడా ఇప్పటికే బీజింగ్ చేరుకున్నారు. భారీ భద్రత నడుమ నిర్వహిస్తున్న ఈ కవాతు కోసం చైనాతో పాటు ప్రపంచవ్యాప్తంగా వందలాది మంది జర్నలిస్టులకు ఆహ్వానం అందింది. ఈ వేదిక ద్వారా అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌నకు పుతిన్, కిమ్‌లు బలమైన సందేశాన్ని ఇవ్వనున్నట్లు తెలుస్తోంది.

**అత్యాధునిక ఆయుధాలు..**

అధునాతన ఆయుధాలు, నాలుగోతరం యుద్ధ ట్యాంకులు, అత్యాధునిక మానవరహిత పరికరాలు, హైపర్‌సోనిక్ వంటి క్షిపణులను ప్రదర్శించనున్నట్లు తెలుస్తోంది. ఇవన్నీ దేశీయంగా తయారైనవేనని, ఇప్పటికే వినియోగంలో ఉన్నట్లు చైనా సైనిక వర్గాలు వెల్లడించాయి. గగనతల రక్షణ వ్యవస్థలు, వ్యూహాత్మక క్షిపణులు కూడా ప్రదర్శనలో ఉంచనున్నట్లు సమాచారం. తద్వారా ప్రపంచానికి తన సైనిక శక్తిని చాటే ప్రయత్నాలు డ్రాగన్ చేస్తున్నట్లు తెలుస్తోంది. మరోవైపు, ఈ భారీ సైనిక కవాతు చైనా-జపాన్‌ల మధ్య వివాదంగా మారింది. ఈ వేడుకలో పాల్గొనొద్దని ప్రపంచ నాయకులను టోక్యో కోరింది. జపాన్ చేసిన ఈ అభ్యర్థనపై చైనా దౌత్యపరమైన నిరసనను తెలియజేసింది. తియాన్‌జిన్‌లో జరిగిన ఎస్‌సీవో శిఖరాగ్ర సమావేశానికి వచ్చిన నేతలందరూ ఇందులో పాల్గొంటారని తెలిపింది. అయితే, కిమ్ హాజరవుతుండటం, ఉక్రెయిన్‌తో యుద్ధం కారణంగా పుతిన్‌తో విభేదిస్తున్న అమెరికా సహా ఐరోపా ప్రధాన పశ్చిమదేశాలు ఈ వేడుకకు దూరంగా ఉంటున్నట్లు తెలుస్తోంది.

## డెడ్‌లైన్స్ పనిచేయవు: అమెరికాతో వాణిజ్య చర్చలపై గోయల్

భారత్-అమెరికా వాణిజ్య చర్చలు.. ఇప్పటివరకు ఐదు దఫాలుగా జరిగాయి. ఇవి జరుగుతుండగానే అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ మనపై సుంకాల మోత మోగించారు. దాంతో గతంలో విధించిన 25 శాతానికి అదనంగా మరో 25 శాతం కలిపి భారత్ ఎగుమతులపై 50శాతం భారం పడుతోంది. ఈ తరుణంలో ఆరవ రౌండ్ చర్చలు ప్రస్తుతానికి వాయిదా పడ్డాయి. మరోపక్క భారత్ యూరోపియన్ యూనియన్ మధ్య వాణిజ్య చర్చలు తుదిదశకు చేరుకున్నాయని, గణనీయమైన పురోగతి ఉందని మంత్రి చెప్పారు. వ్యవసాయ ఉత్పత్తులపై సుంకాలు తగ్గించాలని అమెరికా చాలాకాలంగా డిమాండ్ చేస్తోంది. అందుకు ఆమోదిస్తే.. దేశంలోని రైతుల ప్రయోజనాలు దెబ్బతింటాయనే ఆందోళన ఉంది. ఇది రాజకీయంగా సున్నితమైన అంశం అయినందున.. వ్యవసాయ ఉత్పత్తులపై సుంకం మినహాయింపునకు భారత్ ససేమిరా అంది. గతంలోనూ ఈ విషయంపై ఇరు దేశాల మధ్య పలుమార్లు చర్చలు జరిగినా ఏకాభిప్రాయం కుదరలేదు. ఇదే అగ్రరాజ్యం ఆగ్రహానికి కారణమైంది. మరోవైపు, రష్యా నుంచి న్యూఢిల్లీ చమురు కొనుగోలును కూడా అమెరికా తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. అమెరికా ఒత్తిళ్ల మధ్య కూడా భారత్‌కు రష్యానే అతిపెద్ద చమురు సరఫరాదారుగా నిలవడం గమనార్హం.

## భారత్ - రష్యా సంబంధాలు భేష్.. పాక్ ప్రధాని షరీఫ్

భారత్ - రష్యా సంబంధాలు భేష్.. పాక్ ప్రధాని షరీఫ్

తియాన్‌జిన్: భారత్‌పై ఎప్పుడూ విషం చిమ్మే పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ నోటి వెంట ఎట్టకేలకు ఓ మంచి మాట వచ్చింది. భారత్, రష్యా మధ్య సంబంధాలు బాగున్నాయని, వాటిని గౌరవిస్తున్నట్లు పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ తెలిపారు. షాంగై సహకార సదస్సు లో పాల్గొనేందుకు చైనా వెళ్లిన షరీఫ్ రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో భేటీ అయ్యారు. ఇరుదేశాల మధ్య ద్వైపాక్షి సంబంధాలపై చర్చించారు. ఈ సందర్భంగా భారత్‌తో సంబంధాల అంశం చర్చకు రాగా.. ఇరుదేశాల మైత్రిని షెహబాజ్ కొనియాడారు. మాస్కోతో పాకిస్థాన్ బలమైన సంబంధాలను కోరుకుంటున్నట్లు ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ఇది ప్రాంతీయ అభివృద్ధి, శ్రేయస్సుకు బాటలు వేస్తుందని అన్నారు.

పుతిన్‌ను డైనమిక్ నాయకుడిగా కొనియాడిన షరీఫ్.. ఆయనతో కలసి పని చేయాలనుకుంటున్నట్లు చెప్పారు. రెండో ప్రపంచ యుద్ధంలో జపాన్‌ను ఓడించి 80 ఏళ్లు పూర్తయిన సందర్భంగా చైనా నిర్వహిస్తున్న భారీ పరేడ్‌లో షెహబాజ్‌తోపాటు పుతిన్ పాల్గొననున్నారు. చైనా పర్యటనలో ఉన్న పుతిన్.. ఆ దేశ అధ్యక్షుడు జిన్ పింగ్‌తోపాటు, స్లోవేకియా ప్రధాని రోబెర్ట్ ఫికో తదితర ముఖ్య నేతలతో భేటీ అయ్యారు.




## అభివృద్ధి పేరు చెప్పి అంతా దోచుకునేది మీరు కాదా

### ఏమీ తెలీనోడు ఎమ్మెల్యే గురించి మాట్లాడటం పద్దతికాదు

### టిడిపి నాయకులపై వైసిపి వైస్ ఎంపిపి లింగంగుంట్ల ఫైర్

**(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం ఇన్‌ఛార్జి, సెప్టంబర్ 2)**

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినకాన్నుంచి ప్రజలకు మేలు చేస్తాము అని మోసపూరితమైన మాటలతో అధికారం చేచిక్కించుకున్న తరువాత వెన్నుపోటుచింది మీరుకాదా అంటూ వైఎస్సార్ సిపి వైస్ ఎంపిపి లింగగుంట్ల రాములు మండిపడ్డారు. మండలకేంద్రమైన పుల్లలచెరువులో దివంగతనేత మాజీముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి 16 వ వర్ధంతి వేడుకలు మండలకన్వీనర్ దోమకాల వెంకటేశ్వర్లు ఆధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా లింగంగుట్ల రాములు మాట్లాడుతూ గత ఐదేళ్ల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు జరిగిన అభివృద్ధి ఏంటో ఇప్పుడు మీరున్న 16 నెలల కాలంలో చేసిన అభివృద్ధి ఏంటో చూపించండి అంటూ కూటమి నాయకులపై మండిపడ్డారు. అంతే కాకుండా మద్యం ఆటోల్లో తరలించి అడ్డగోలుగా అమ్ముకోని సొమ్ముచేకుంటుంది మీరు కాదా అని ఆయన ధ్వజమెత్తారు.ఇసుక మాఫియా నడుపుతుంది ఎవరు టన్నుకు ఇంత అని రేటుకట్టి వసూళ్ళు చేసి అమాయక ప్రజల నోళ్ళుకొట్టి జేబులు నింపుకుంటుంది మీరుకాదా అని ఆయన అన్నారు.స్టిక్కర్లు మార్చి లిక్కర్ పేరిట జనాల సొమ్ము నిలువునా దోచుకుంటుంది మీరేకదా అని ఆయన మండి పడ్డారు.పదవీ ఆశచూపి దళిత ఎంపిపిని మీ పార్టీలో చేర్చుకోని ఆ ఎంపిపికి తెలీకుండా నిదులు కొల్లగొట్టింది ఎవరు. మీ పార్టీ గుర్తుమీద గెలిచిన దళిత సర్పంచ్ కు తెలీకుండా 24 లక్షలు మార్చింది మీ నాయకుల ఆద్వర్యంలో కాదా ఎక్కడ దళితుల కు విలువలు ఉన్నాయి చెప్పగలరా అని ఆయన మండిపడ్డారు. బారతరాజ్యాంగంలో ఏముందో చెప్పగరా దళితులకు విలువైన ప్రాధాన్యతలు కలిగిన విలువలు ఉన్నాయి అటువంటి విలువలు మీ కూటమి ప్రభుత్వం లో ఉన్నాయా దమ్ముంటే చెప్పగలరా అని ఆయన ప్రశ్నించారు.అటువంటి మీరు చెట్టు పేరుచెప్పి కాయలు అమ్ముకునే ఆలోచనలు అలవాటులు మాది కాదండోయ్ అంటూ ఆయన ఎద్దేవ చేశారు.ప్రజలచేత ఎన్నుకోబడిన వ్యక్తి ప్రజానాయకుడు గెలిచిన మా ఎమ్మెల్యేను ఏకవచనంతో మాట్లాడడం ఎంతవరకు కరెక్ట్ ఇదేనా మీ నాయకుడు నేర్పిన నాయకత్వం, ఇదేనా మీ పార్టీలో నేర్పిన నైతిక విలువలు అంటూ ఆయన ఎద్దేవ చేశారు. విలువలు అంటే ఎంటో తెలీనోడు కూడా మా నాయకుడు గురించి మాట్లాడేవాడే అని ఆయన మండిపడ్డారు. ఎవరి ప్రభుత్వంలో అభివృద్ధి జరిగిందో మీ నాయకుడిని చర్చలకు రమ్మనండి, మా నాయకుడు వస్తాడు అని సవాలు విసిరాడు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ దోమకాల వెంకటేశ్వర్లు, జిల్లా వింగ్ సెక్రెటరీ కొర్లకుంట్ల జానకిరఘు, రాష్ట్ర పంచాయితీ రాజ్ వింగ్ బూమిరెడ్డి సుబ్బారెడ్డి, మల్లాపాలెం సర్పంచ్ రమణారెడ్డి, జెడ్పీటిసి వాగ్యనాయక్, యూత్ అధ్యక్షులు కంచర్ల ధినేష్, వైసిపి నాయకులు కాశిం వలి, ఇతర మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

షణ్ముఖ వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు తెలుగు దినపత్రిక
ప్రకాశం

# మాజీ మంత్రి బాలినేని నివాసంలో ఘనంగా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు



(షణ్ముఖ వెలుగు, హైదరాబాద్, సెప్టెంబర్ 2)

జనసేన పార్టీ అధినేత, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదన పవన్ కళ్యాణ్ జన్మదినాన్ని పురస్కరించుకుని మంగళవారం హైదరాబాద్ లో ని జనసేన పార్టీ రాష్ట్ర నాయకులు, మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి స్వగృహం నందు పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు జిల్లా జనసేన పార్టీ నాయకులు ప్రవీణ్ కుమార్‌రెడ్డి, జనసేన పార్టీ ప్రకాశం జిల్లా ప్రచార కమిటీ కన్వీనర్ జడ బాల నాగేంద్రయాదవ్, జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్ర కమిటీ కన్వీనర్ చీకటి వంశీదీప్, సెంట్రల్ ఆంధ్ర కమిటీ సభ్యుడు మాదాసు రమేష్, రాజు, అన్వర్, వెంకటరెడ్డి, సురేష్ నాయుడు, మురళి నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

# మానవతా మూర్తులుగా నిలిచిన పోలీసులు

## సమాజానికి స్పష్టమైన సందేశం



(షణ్ముఖ వెలుగు, పొదిలి, సెప్టెంబర్ 2)

మంగళవారం పొదిలి పట్టణంలోని చిన్న బస్టాండ్ సెంటర్లో చోటుచేసుకున్న ఒక సంఘటన మానవత్వం ఎంత గొప్పదో మళ్లీ గుర్తు చేసింది. ఒక్కసారిగా స్పృహ తప్పి కూలిపోయిన ఒక మహిళను రక్షించడంలో పోలీసుల చురుకైన స్పందన కీలకమైంది. మహిళకు సాయం చేసిన పోలీసులు

ప్రజలు భయాందోళనతో ఏమి చేయాలో తెలియక తటపటాయించిన వేళ, డ్యూటీలో ఉన్న కానిస్టేబుల్ అబ్దుల్ సలాం, హెడ్ కానిస్టేబుల్ ఎం రామకృష్ణ ఒక్క క్షణం కూడా ఆలస్యం చేయకుండా ఆ మహిళకు సహాయం చేశారు. స్పృహలోకి వచ్చిన ఆమె కన్నీళ్లతో పోలీసులను చూసి "మీరు దేవుడి రూపంలో వచ్చారు. సమయానికి




**ఫ్రీ ట్రేడ్ అగ్రిమెంటును రద్దు చేయాలి**

**సీ2 ప్లస్ 50% తో పత్తికి మద్దతు ధర క్వింటాకు రూ. 10,075 ప్రకటించాలి**

**రూ.రెండు లక్షల వరకు రైతులకు రుణాలు మాఫీ చేయాలి**

**యూరియా కొరత తీర్చాలి**

**సంయుక్త కిసాన్ మోర్చా ధర్నాలో వక్తలు డిమాండ్**

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 2)

2025 ఆగస్టు 19 న పత్తి దిగుమతిపై 11% దిగుమతి పన్ను రద్దు చేస్తూ ఇచ్చిన ఉత్తర్వులను వెనక్కి తీసుకోవాలని పలువురు వక్తలు డిమాండ్ చేశారు. సంయుక్త కిసాన్ మోర్చా ప్రకాశం జిల్లా సమితి ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం వద్ద మంగళవారం ధర్నా నిర్వహించారు.

# పత్తి పై 11 శాతం దిగుమతి సుంకం రద్దు నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి

ధర్నాకు ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వడ్డే హనుమారెడ్డి, జజ్జర జయంతి బాబు అధ్యక్షత వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సంయుక్త కిసాన్ మోర్చా జిల్లా కన్వీనర్ చుండూరి రంగారావు హాజరై మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రైతులను క్రమబద్ధంగా ద్రోహం చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆగస్టు 15న ఎర్రకోటపై స్వాతంత్ర దినోత్సవ ప్రసంగం చేస్తూ ప్రధాని మోడీ దేశంలోని రైతులు, పశువుల పెంపకం దారులు, మత్స్యకారులను రక్షించడానికి గోడల నిలబడతానని ప్రకటించారన్నారు. అది జరిగే కనీసం నాలుగు రోజులు గడవక ముందే ఆగస్టు 19న కేంద్ర ప్రభుత్వం భారతీయ రైతుల ఖర్చుతో పత్తిని దిగుమతి చేసుకోవడానికి 11 శాతం సుంకాన్ని తొలగిస్తూ నోటిఫికేషన్ విడుదల చేసింది అన్నారు. రైతుల ప్రయోజనాలను అమెరికా సామ్రాజ్యవాద ఒత్తిళ్లకు అప్పగించడానికి కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం సుముఖంగా ఉందని విమర్శించారు. పత్తిపై దిగుమతి సుంకం తొలగింపు పత్తి యొక్క దేశీయ ధరపై ప్రత్యక్ష ప్రభావాన్ని చూపుతుంది అన్నారు. భారత రైతాంగం పండించిన పత్తి ధరలు తగ్గిపోతున్నాయి అన్నారు. పత్తిపై దిగుమతి పన్ను తొలగించడం దేశం లోని ఆరు కోట్ల మంది పత్తి రైతుల కుటుంబాల జీవనోపాధిని మరింత కొంగ తీస్తుందన్నారు కుప్పకూలిన ధరలు, అధిక రుణ భారం కారణంగా పత్తి రైతులు ఎప్పటికీ బాధలో ఉన్నారన్నారు. గత రెండు సంవత్సరాలుగా కేంద్ర ప్రభుత్వం రూ. 87,339 కోట్లు ఎరువుల రాయితీని తగ్గించిందన్నారు. ఫలితంగా ఉత్పత్తి ఖర్చులు గణనీయంగా పెరిగాయి అన్నారు. డబుల్ ఇంజన్ సర్కారు ప్రభుత్వాలలో రైతుల ఆత్మహత్యలు గణనీయంగా పెరిగాయి అన్నారు. 2 లక్షల మేర రైతులకు రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కె వీరారెడ్డి మాట్లాడుతూ దేశవ్యాప్తంగా రైతుల రుణాలు రూ. 2 లక్షల కోట్లు ఉంటాయని పేర్కొన్నారు. అయితే రైతుల రుణాలు మాఫీ చేస్తే బ్యాంకులు దివాలా తీస్తాయని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ పేర్కొనటం హాస్యాస్పదంగా ఉందన్నారు. కథ 11 సంవత్సరాల కాలంలో దేశంలోని కార్పొరేట్ రంగానికి రూ. 26 లక్షల కోట్లు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రుణమాఫీ చేసిందన్నారు. అప్పుడు బ్యాంకులు దివాలా తీయలేదా అని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రిని ప్రశ్నించారు. అఖిలభారత రైతు కూలీ సంఘం రాష్ట్ర నాయకులు చిట్టి పాటి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ డాక్టర్ స్వామినాథన్ సిఫార్సు మేరకు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం సి2 ప్లస్ 50% ప్రకారం మద్దతు ధరకు చట్టపరమైన హామీ వాగ్దానాన్ని మోసం చేసిందన్నారు. గత పది సంవత్సరాల కాలంలో సీసీఐ, నాఫెడ్ ద్వారా సగటున 13 శాతం పత్తిని మాత్రమే సేకరించిందన్నారు. 87% ఉత్పత్తులు తక్కువ ధరలకు అమ్ముకోవాల్సిన పరిస్థితి (తరువాయి 4లో...)



# ప్రకాశం జిల్లాకు ఉపాధి హామీ పెండింగ్ నిధులు



**రూ.10 కోట్లు విడుదల**

**గత ప్రభుత్వం కేవలం కక్షతో నిధులివ్వకుండా పనులు చేసిన వారిని ఇబ్బందులకు గురి చేసింది**

**నిధులు విడుదలకు చొరవ చూపిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి కృతజ్ఞతలు**

**మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి**

(షణ్ముఖ వెలుగు, కొండపి, సెప్టెంబర్ 2)

ప్రకాశం జిల్లాకు నరేగా పెండింగ్ నిధులు రూ.10 కోట్లు విడుదలయ్యాయని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి మంగళవారం ఓ పత్రిక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రకాశం జిల్లాకు నరేగా పెండింగ్ నిధులు రూ. 10 కోట్లు విడుదలయ్యాయని, త్వరలో ఈ నిధులు పనులు చేసిన వారి ఖాతాల్లో జమ అవుతాయని మంత్రి తెలిపారు. గత ప్రభుత్వం కేవలం కక్షతో నిధులివ్వకుండా పనులు చేసిన వారిని ఇబ్బందులకు గురి చేసిందన్నారు. తాము చెప్పిన మాట ప్రకారం పెండింగ్ నిధులు (తరువాయి 4లో...)

# ఎంపి ల్యాడ్స్ పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

## జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి



(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, బాపట్ల, సెప్టెంబర్ 2)

ఎంపీ ల్యాడ్స్ ద్వారా మంజూరైన పనులను త్వరితగతిన పూర్తి చేసి బిల్లులను ముఖ్య ప్రణాళిక అధికారికి పంపాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి అధికారులను ఆదేశించారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్లో పంచాయతీరాజ్, నీటిపారుదల శాఖ, కె డబ్ల్యూ డి కెనాల్స్, లిఫ్ట్ ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్, రూరల్ వాటర్ సప్లై, మున్సిపల్ కమిషనర్లతో జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి ఎంపీ ల్యాడ్స్ పనుల పురోగతిపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎంపీ ల్యాడ్స్ ద్వారా మంజూరైన పనులను పూర్తి చేయకపోవుటకు గల కారణాలపై ఆయన సంబంధిత అధికారులను ఆరా తీశారు. పనులు మంజూరైన తర్వాత 45 రోజుల్లో పనులు మొదలుపెట్టి సంవత్సరంలోపు పూర్తి చేయాలన్నారు. కొన్ని శాఖలలో పనులు మంజూరై ఇప్పటివరకు ప్రారంభించని వాటి పై ఆయన అధికారులను ఆరా తీశారు. పనులు ప్రారంభం కానీ వాటిని రద్దు చేయుటకు ప్రతిపాదన (తరువాయి 4లో...)

# ఎరువుల దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన సీఐ సుబ్బారావు



(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, సెప్టంబర్ 2)
యూరియా ఎరువు మందుల అక్రమ నిల్వల నేపద్యంలో సీఐ పి సుబ్బారావు ఆధ్వర్యంలో మంగవరం పట్టణంలోని పలు ఎరువుల దుకాణాలను ఆకస్మికంగా తనిఖీలు చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిఐ ఆయా షాపుల్లో రికార్డులను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పరిమితికి మించి దుకాణాల్లో యూరియా నిల్వలు ఉన్న లేక ప్రభుత్వ ధరలకు విరుద్ధంగా వ్యవహరిస్తే అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సిఐ పి సుబ్బారావు వెంట పట్టణ ఎస్ఐ ఎమ్ సైదరావు కూడా ఉన్నారు.

# విధి నిర్వహణలో బాధ్యతగా వ్యవహరించిన వెంకటరమణ వరప్రసాదరావు

జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి





(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, బాపట్ల, సెప్టంబర్ 2)
విధి నిర్వహణలో కె వెంకటరమణ వరప్రసాదరావు బాధ్యతగా వ్యవహరించారని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. కలెక్టరేట్‌లోని భూ సేకరణ విభాగం పర్యవేక్షకులుగా పని చేస్తూ ఉద్యోగ విరమణ పొందిన వరప్రసాదరావు సన్మాన సభ మంగళవారం స్థానిక కలెక్టరేట్ లో జరిగింది. అనంతరం వరప్రసాదరావు, ఆయన సతీమణి కృష్ణకుమారి లను కలెక్టర్, జిల్లా సంయుక్త కలెక్టర్ కలిసి ఘనంగా సన్మానించారు. ఉద్యోగంలో 43 సంవత్సరాలు మంచి సేవలు అందించి, మంచి వ్యక్తిత్వంతో ప్రసాదరావు మంచి పేరు తెచ్చుకున్నారని కలెక్టర్ చెప్పారు. ఉద్యోగంలో ఉద్యోగ విరమణ సహజమైనని, మానవతా విలువలతో బాధ్యతగా పనిచేయడం ముఖ్యం అన్నారు. ప్రకాశం, బాపట్ల జిల్లాలో మంచి సేవలందించారన్నారు. కుటుంబానికి అధిక ప్రాధాన్యతనిచ్చారని వివరించారు. విశ్రాంత జీవితం ఆనందంగా గడపాలన్నారు. ప్రభుత్వ ఉద్యోగంలో వరప్రసాదరావు తనకంటూ ప్రత్యేక గుర్తింపును తెచ్చుకున్నారని ఇంచార్జి సంయుక్త కలెక్టర్, డిఆర్ఓ జి గంగాధర్ గౌడ్ చెప్పారు. రెవెన్యూలో సుదీర్ఘకాలం తన సేవలందించారన్నారు. ఉద్యోగ విరమణ తర్వాత కుటుంబంతో సంతోషంగా గడపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బాపట్ల ఆర్డిఓ పి గ్లోరియా, ఉప కలెక్టర్ లవన్న, కలెక్టరేట్ ఏవో మల్లికార్జునరావు, రెవెన్యూ అసోసియేషన్ అధ్యక్షుడు సురేష్, కలెక్టరేట్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# మానవతా మూర్తులుగా నిలిచిన పోలీసులు



సహాయం చేయకపోతే నేను బతికుండేదాన్నికాదు” అని కృతజ్ఞతలు తెలిపింది.

**పోలీసులపై ప్రశంసలు**

ఈ ఘటన చూసిన ప్రజలు పోలీసుల మానవత్వాన్ని ప్రశంసలతో ముంచెత్తారు. “చాలామంది పక్కనుండి చూసి వెనక్కి తగ్గుతారు. కానీ వీరు మానవత్వాన్ని విధి కంటే ముందు ఉంచారు. ఇలాంటి సేవామూర్తుల వల్లే ప్రజల్లో పోలీసుల పై విశ్వాసం బలపడుతోంది” అని అన్నారు.

**సమాజానికి బలమైన పాఠం**

ఈ సంఘటన కేవలం ఒక ప్రాణరక్షణ మాత్రమే కాదు, సమాజానికి ఒక బలమైన పాఠం. ఆపదలో ఉన్నవారికి సహాయం చేయడం మానవుడి ప్రధాన కర్తవ్యమని, మనం చూపే చిన్న చర్య ఒక ప్రాణాన్ని కాపాడగలదని గుర్తుచేసింది. మానవతే మానవుడి పెద్ద మతం. పొదిలి చిన్న బస్టాండ్ సెంటర్లో జరిగిన ఈ సంఘటన ప్రతి ఒక్కరికి స్ఫూర్తి కావాలి. పోలీసుల మాదిరిగా ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా, సహానుభూతితో ముందుకు వస్తే ఎవరూ రోడ్లపై నిరాధారంగా పడిపోరు. సమాజం మరింత బలపడుతుంది.

# పత్తి పై 11 శాతం దిగుమతి సుంకం రద్దు నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి

ఏర్పడింది అన్నారు. దీంతో దేశీయ రైతాంగం భారీగా నష్టపోయింది అన్నారు. 2024 -25 సంవత్సరంలో పత్తి ద్వారా దేశీయ రైతాంగం రూ. 18,850 కోట్ల మీద నష్టం వాటిల్లిందన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం స్పందించి సి 2 ప్లస్ 50% మద్దతు ధర ప్రకారం క్వింటాకు రూ. 10,075 కు కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. సేకరించిన పత్తికి ఎనిమిది గంటల లోపు చెల్లింపులు జరిగేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఏపీ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పెంట్యాల హనుమంతరావు మాట్లాడుతూ 2014 నుండి రైతు ఆత్మహత్యలకు ప్రభావతమైన కుటుంబాలను ప్రత్యేక ఉపశమన ప్యాకేజీ ద్వారా ఆదుకోవాలని డిమాండ్ చేశారు. బాధిత కుటుంబాల పిల్లలకు పూర్తి ఉచిత విద్య, జీవనోపాధి కల్పన, మరణించిన రైతుల పూర్తి రుణమాఫీ చేయాలి అన్నారు. ఓపిడిఆర్ రాష్ట్ర అధ్యక్షులు చావలి సుధాకర్ రావు మాట్లాడుతూ రైతులకు ఎరువుల కొరత లేకుండా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎరువులు, పురుగు మందులు, వ్యవసాయ యంత్రాలతో సహా ఎసెంన్షియల్ ఫార్మ్ ఇన్పుట్లపై అన్ని పన్ను భారాలు, ఉత్పత్తి ఖర్చులు తగ్గించుకునేందుకు వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు షేక్ సైదా మాట్లాడుతూ రైతాంగ ఉద్యమాలకు కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.ధర్నా అనంతరం డిఆర్ఓ ఓబులేసుని కలిసి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో రైతు నాయకులు ఉప్పుటూరి ప్రకాశరావు, కిసాన్ కాంగ్రెస్ నాయకులు కొండగుంట సుబ్బారావు,అభ్యుదయ కవి పిన్ని క శ్రీను, సుబ్బారావు, ఎన్ జార్జ్, పిడిఎస్యు రాజశేఖర్, ఓపిడిఆర్ నాయకులు ప్రసాద్, కోపర్తి నరసింహారావు, ఏపీ రైతు కూలీ సంఘం నాయకులు పరిటాల సుబ్బారావు, ఆర్ మోహన్, కంచర్ల శ్రీకాంత్, చెరుకూరి వాసు, రిటైర్డ్ డిప్యూటీ కలెక్టర్ పేరయ్య, రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు ధూళిపాళ్ల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రకాశం జిల్లాకు ఉపాధి హామీ పెండింగ్ నిధులు

చెల్లిస్తున్నామన్నారు. కూటమి ప్రభుత్వం ఏడాదిన్నర పాలనలోనే ప్రకాశం జిల్లాలో రూ.170 కోట్లతో నరేగాలో అభివృద్ధి పనులు చేశామని, పంచాయతీరాజ్ లో రూ.140 కోట్లతో సీసీ రోడ్లు, బీటీ రోడ్లు నిర్మించామన్నారు. ఈ సందర్భంగా నిధులు విడుదలకు చొరవ చూపిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కి కృతజ్ఞతలు తెలిపారు.

# ఎంపి ల్యాడ్స్ పనులు త్వరితగతిన పూర్తి చేయాలి



పంపాలని ఆయన అన్నారు. 2023 సంవత్సరం నుండి పనుల మంజూరు, నగదు బదలాయింపులు అన్ని ఆన్లైన్ ద్వారా చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. జిల్లా స్థాయిలో బ్యాంకుల్లో ఉన్నటువంటి అకౌంట్లను రద్దుచేసి వాటిలో ఉన్న మిగులు మొత్తాలను ముఖ్య ప్రణాళిక అధికారి ఇచ్చే అకౌంట్ కు బదలాయించాలని ఆయన తెలిపారు. మంజూరైన పనులను సంవత్సరంలోపు పూర్తి చేయాలని, అట్లు పూర్తి కాని పనులు ఆయా పార్లమెంటు సభ్యుల కాలపరిమితి పూర్తయిన తర్వాత 21 నెలలోపు పూర్తి చేయాలన్నారు. నిర్దిష్ట కాలంలోపు పనులు పూర్తికాని ఎడల మిగిలిన పనులను పూర్తి చేయుటకు నగదును ఏజెన్సీలు భరించాలని ఆయన తెలిపారు. మిగిలి ఉన్న పనులను వెంటనే పూర్తి చేసి సంబంధిత బిల్లును ముఖ్య ప్రణాళిక అధికారికి పంపాలని ఆయన అధికారులకు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య ప్రణాళికాధికారి షోలేం రాజు, ఆర్డబ్ల్యూఎస్ ఎస్సీ అనంతరాజు, పంచాయతీరాజ్ ఎస్సీ రాజన్ బాబు, బాపట్ల మున్సిపల్ కమిషనర్ రఘునాథ్ రెడ్డి, ఇంజనీరింగ్ శాఖల ఏఈలు, డిఇలు, తదితరులు పాల్గొన్నారు.

# 353 మంది లబ్ధిదారులకు లాటరీ ద్వారా ప్లాట్ల కేటాయింపు

## కర్లపాలెం గ్రామస్తులకు అన్ని వసతులతో కొత్త ఆర్ అండ్ ఆర్ కాలనీ

## ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు



(షణ్ముఖ వెలుగు, కందుకూరు, సెప్టెంబర్ 2)
గుడ్లూరు మండలం మోచర్ల గ్రామం వద్ద రామాయపట్నం పోర్టు నిర్వాసిత గ్రామమైన కర్లపాలెం ప్రజలకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొత్త ఆర్ అండ్ ఆర్ కాలనీలో మంగళవారం ఉదయం లాటరీ ద్వారా 353 మంది లబ్ధిదారులకు ప్లాట్ల కేటాయింపు కార్యక్రమానికి సబ్ కలెక్టర్ దామెర హిమవంశితో కలసి కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కర్లపాలెం గ్రామస్తులకు మంగళవారం ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఆర్ అండ్ ఆర్ కాలనీలో ప్లాట్లు కేటాయించడం తనకు ఎంతో ఆనందం కలిగించిందని, కాలనీలో అన్ని మౌలిక వసతులు ప్రభుత్వమే కల్పిస్తుందని హామీ ఇచ్చారు. గత ప్రభుత్వాన్ని ఆయన విమర్శిస్తూ ఆవులవారిపాలెం, మొండివారిపాలెం గ్రామస్తుల కొరకు ఏర్పాటు చేసిన ఆర్ అండ్ ఆర్ కాలనీలో కనీస మౌలిక సదుపాయాలు కూడా కల్పించకుండా చేతులు దులుపుకుందని, కనీసం స్మశానవాటిక స్థలాన్ని కూడా ఇవ్వలేకపోయింది. కానీ మా ప్రభుత్వం వచ్చిన తర్వాత స్మశానవాటిక స్థలం కేటాయించి, మిగిలిన పనులను పూర్తి చేస్తున్నాం అని తెలిపారు. గ్రామస్తులు ఎదుర్కొంటున్న సమస్యలపై స్పందించిన ఎమ్మెల్యే, డిపిఆర్‌లో మౌలిక వసతులు లేని అంశాలు తమ దృష్టికి వస్తే వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అదేవిధంగా ఆవులవారి పాలెం, మొండివారిపాలెం ఆర్ అండ్ ఆర్ కాలనీలలో ప్లాట్ల పొజిషన్ సర్టిఫికెట్ల క్లియరెన్స్ ఇవ్వకపోవడం వల్ల ప్రజలకు బ్యాంకు లోన్లు రాక ఇబ్బంది అవుతున్నారని, ఆ సమస్యను పరిష్కరించి క్లియరెన్స్ సర్టిఫికేట్ ఇవ్వాలని సబ్ కలెక్టర్ ని కోరారు. కర్లపాలెం నిర్వాసితుల కోసం అద్భుతమైన సదుపాయాలతో ఆర్ అండ్ ఆర్ కాలనీ ఏర్పాటు చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి బిసి జనార్ధన్‌రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ అధికారి విజయభాస్కర్, ఎంపీడీవో వెంకటేశ్వర్లు, గుడ్లూరు మండల పార్టీ అధ్యక్షులు జనిగర్ల నాగరాజు, కర్లపాలెం సర్పంచ్ చాపల రమణయ్యతో పాటు గ్రామస్తులు, నాయకులు పాల్గొన్నారు.





# మహానేతకు ఘనంగా వర్ధంతి వేడుకలు



(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం ఇన్‌ఛార్జి, సెప్టంబర్ 2)
ఎర్రగొండపాలెం పట్టణంలో రాష్ట్ర అధికార ప్రతినిధి యర్రగొండపాలెం ఎమ్మెల్యే ఆదేశాల మేరకు మండలకన్వీనర్ ఏకుల ముసలారెడ్డి ఆధ్వర్యంలో మహానేత 16 వ వర్ధంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. వైయస్ఆర్‌సీపీ నాయకులు మహానేత విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం సేవా కార్యక్రమాలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ వైసిపి సీనియర్ నాయకులు ఒంగోలు మూర్తిరెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఆరోగ్యశ్రీ, ఉచిత విద్యుత్, జలయజ్ఞం, ఫీజు రీంబర్స్మెంట్ ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో పథకాలతో, చిన్న పిల్లల నుండి పండు ముసలివారి వరకు సంక్షేమ సారధిగా పేదల ఎదుగుదలకు బాటలు వేసిన మహనీయుడు ఆ దివంగత నేత వై.యస్ రాజశేఖర్ రెడ్డి అని ఆయన అన్నారు, వారి భౌతికంగా మనకు దూరం అయినా ఆయన చేపట్టిన పథకాల ద్వారా లబ్ది పొందిన ప్రతి ఒక్కరి చిరునవ్వులో ఎప్పటికి కలకాలం నిలిచి ఉంటారని ఆయన కొనియాడారు.రెండు రూపాయలకు కిలో బియ్యం ఇచ్చి పేదల ఆకలి తీర్చిన ఘనత వైఎస్ రాజశేఖరరెడ్డి దే అని ఆయన అన్నారు. రాష్ట్రం లో రైతులకు అండగా నిలిచి రైతు రణమాఫీ చేసి రైతులను ఆదుకున్న రైతు బాంధవుడు అని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి దోంతాకిరణ్ గౌడ్, సర్పంచ్ అరుణాభాయ్, జెడ్పీటిసి చేదూరి విజయ్ భాస్కర్, మాజీ మండల కన్వీనర్ కొప్పర్తి ఓబుల్‌రెడ్డి, వైసిపి నాయకులు సింగా ప్రసాద్, కందూరి కాశి, తదితర మండల నాయకులు, వైస్సార్ అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అద్దంకి సాల్మన్ కేరీ వెస్లీకి నివాళులర్పించిన ఎస్పీ ఏ ఆర్ దామోదర్



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టంబర్ 2)

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి దివంగత డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ప్రధాన భద్రతాధికారిగా విధులు నిర్వహిస్తూ హెలికాప్టర్ ప్రమాదంలో అమరుడైన అద్దంకి సాల్మన్ కేరీ వెస్లీ 16వ వర్ధంతి సందర్భంగా మంగళవారం ఒంగోలు చర్చ్ సెంటర్ వద్ద ఉన్న ఆయన విగ్రహానికి జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్, పోలీసు అధికారులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ సాల్మన్ కేరీ వెస్లీ పోలీసు శాఖ గౌరవాన్ని పెంపొందించే విధంగా విధులు నిర్వహించారని పేర్కొన్నారు. సమాజ రక్షణ కోసం తన సమయం, జీవితాన్ని త్యాగం చేయడంతో పాటు ప్రాణాలను సైతం అర్పించడం ఆయన విధిపట్ల ఉన్న అంకితభావాన్ని ప్రతిబింబిస్తోందన్నారు. విధి నిర్వహణలో ప్రాణాలను ఫణంగా పెట్టి అమరుడైన ఆయనను పోలీసులు స్ఫూర్తిగా తీసుకుని, తమ తమ విధులకు పునరంకితమవాలని పిలుపునిచ్చారు. సాల్మన్ కేరీ కుటుంబానికి పోలీసు శాఖ అన్ని విధాలుగా అండగా నిలుస్తుందని ఎస్పీ స్పష్టం చేశారు. అనంతరం అమరుడైన అద్దంకి సాల్మన్ కేరీ వెస్లీ తల్లి అద్దంకి కమల వెస్లీ (94) మంగళవారం ఉదయం మృతిచెందారు. ఆమె భౌతికఖాయాన్ని ఒంగోలు మిరియాలపాలెంలో ఉన్న స్వగృహంలో ఉంచగా ప్రకాశం జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్, పోలీస్ అధికారులు పూలమాలలు వేసి నివాళులర్పించి, సంతాపం తెలియజేశారు. కుమారుడు వర్ధంతి రోజు తల్లి కన్నుమూశారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు డిఎస్పీ ఆర్ శ్రీనివాసరావు, మహిళా పోలీస్ స్టేషన్ డీఎస్పీ రమణ కుమార్, ఎఆర్ డిఎస్పీ శ్రీనివాసరావు, ఎస్బి ఇన్స్పెక్టర్ రాఘవేంద్ర, ఒంగోలు వన్ టౌన్ సీఐ నాగరాజు, ఒంగోలు టు టౌన్ సీఐ శ్రీనివాసరావు, తాలూకా సీఐ విజయకృష్ణ, ఒంగోలు ట్రాఫిక్ సీఐ పాండు రంగారావు, ఆర్ఐలు రమణరెడ్డి, సీతారామరెడ్డి, సురేష్, ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.





# ప్రజల గుండెల్లో నిత్యం నిలిచే వైయస్సార్ కి ఘన నివాళులు అర్పించిన మాజీ ఎమ్మెల్యే అన్నా



(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, సెప్టంబర్ 2)

మార్కాపురం టౌన్ గడియార స్తంబం సెంటర్, జువ్వి చెట్టు సెంటర్ నందు వైఎస్ఆర్ వర్ధంతి వేడుకలు మంగళవారం వైసీపీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు మాజీ ఎమ్మెల్యే, మార్కాపురం నియోజకవర్గ వైసీపీ ఇన్‌ఛార్జి అన్నా రాంబాబు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల కోసం జీవించి, ప్రజల కోసం పోరాడి, ప్రజల హృదయలలో శాస్వతంగా నిలిచిన మహెూన్నత వ్యక్తి వైయస్సార్ అని కొనియాడారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ప్రజల హృదయాల్లో ఆయన సముపార్జించిన కీర్తి, ప్రతిష్టలు ఎప్పటికీ చిరస్మరణీయంగా వుంటాయన్నారు. రాజశేఖర్‌రెడ్డి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి అందించిన సుపరిపాలన, సేవలను ఆయన వివరించారు. ఆయన ఆశయాల సాధనే మన కర్తవ్యంగా వైసీపీ ప్రతి కార్యకర్త పని చేయాలన్నారు. సామాన్యుల కోసం పోరాడడమే రాజన్నకు మనం సమర్పించే ఘూననివాళి అన్నారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అక్రమ ఆన్‌లైన్ తొలగించాలి




(షణ్ముఖ వెలుగు, పెద్దారవీడు, సెప్టంబర్ 2)

అక్రమ ఆన్లైన్ తొలగించి వాస్తవ హక్కుదారులు, సాగులో ఉన్న రైతులకు ఆన్లైన్ నమోదు చేయాలని, అక్రమ ఆన్లైన్ చేయించిన మేకల శంకర్రావు పై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని రైతు సంఘం జిల్లా నాయకులు దగ్గుబాటి సోమయ్య డిమాండ్ చేశారు. పెద్దారవీడు మండలం తోకపల్లి గ్రామ రెవెన్యూ ఇలాగా అనేక సంవత్సరాలుగా వారసత్వ రీత్యా సంక్రమించిన తమ భూమిని అదే గ్రామానికి చెందిన మేకల శంకరరావు తన భార్య సర్పంచ్‌గా ఉన్న కాలంలో దాదాపు 30 మందికి పైగా రైతుల భూములను సాగులో ఉండి అనేక తరాలుగా వారసత్వరీత్యా సంక్రమించిన భూములను సైతం తాసిల్దార్ కార్యాలయంలో అధికారులను మేనేజ్ చేసి తన పేరుతో, బినామీలైన తన బంధువుల పేరుతో దాదాపు 50 ఎకరాలకు పైగా భూమిని అక్రమంగా ఆన్లైన్ చేయించుకున్నారన్నారు. వెంటనే సదరు మేకల శంకరరావు పై ఉన్న అక్రమ ఆన్లైన్లను తొలగించాలని, వాస్తవ హక్కుదారులుగా ఉండి, తమ స్వాధీన అనుభవంలో ఉన్న, వారసత్వరీత్యా సంక్రమించిన తమకు ఆన్లైన్ చేయించాలని డిమాండ్ చేస్తూ ఈరోజు తోకపల్లి గ్రామ రైతులు పెద్దారవీడు మండల తాసిల్దార్ కార్యాలయం వద్ద ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి అనంతరం తహసిల్దార్ కి వినతి పత్రం అందజేశారు.

# వేములపాడుకు బస్సు సౌకర్యం కల్పించాలి



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టంబర్ 2)

మధ్యాహ్నం ఒంటిగంట సమయంలో యం వేములపాడుకి బస్సు సౌకర్యం కల్పించాలని ఆర్టీసీ డి యం ఘట్టమనేని శ్రీనివాసరావుకు వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో గ్రామస్తులతో కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ వేములపాడు గ్రామానికి ప్రభుత్వ ఆసుపత్రి ఉన్నదని దాని చుట్టుపక్కల తొమ్మిది గ్రామాల వారు వైద్యం కొరకు ఆస్పత్రికి వస్తారనీ తెలిపారు. కానీ ఉదయం వస్తే మళ్లీ సాయంత్రం దాకా బస్సు సౌకర్యం లేదని అలాగే గ్రామం నుండి ఉదయం వెళ్ళిన వారు మధ్యాహ్నం బస్సు లేనందున సాయంత్రం వరకు వేచి ఉండాల్సి వస్తుందని గ్రామస్తులు తెలిపారు. ఆర్టీసీ డి ఎం మీ ఊరు వచ్చి పరిశీలించి బస్సు వచ్చే విధంగా ఏర్పాటు చేస్తాను అన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నెరుసుల వెంకటేశ్వర్లు, కంకణాల ఆంజనేయులు, గ్రామస్తులు ఏ నర్సయ్య, ఏ వెంకటరత్నం, బి వెంగళరావు, కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి వి బాలకోటయ్య పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు

## పొదిలి పెద్ద బస్టాండ్ సెంటర్‌లో జనసైనికులు హల్‌చల్ జహీర్, నాగార్జున యాదవ్ ఆధ్వర్యంలో భారీ కేక్ కటింగ్, అన్నదానం









(షణ్ముఖ వెలుగు, పొదిలి, సెప్టంబర్ 2)

జై పవర్ స్టార్ జై జై పవర్ స్టార్ అంటూ నినాదాలతో ఉపముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను జనసైనికులు అంగరంగ వైభవంగా నిర్వహించారు. తొలుత పొదిలి పెద్ద బస్టాండ్ సెంటర్‌లో జనసైనికులు హల్చల్ జహీర్, నాగార్జున యాదవ్, మాదర్‌వలి ఆధ్వర్యంలో భారీ కేక్ కటింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గునుపూడి భాస్కర్, టిడిపి యువ నాయకులు కందుల రోహిత్‌రెడ్డిలు హాజరై కేక్ ను కట్ చేసి అభిమానులకు స్వయంగా అందజేశారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఇంకా ఉన్నతమైన పదవులు అధిరోహించాలని వారు ఆకాంక్షించారు. జనసేన పార్టీ నాయకులు హల్చల్ జహీర్, నాగార్జున యాదవ్, మదర్ వలి లు మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ మరెన్నో ఉన్నత పదవులు సాధించాలని, ఆయన కోసం ఎంతైనా కష్టపడతామని, ఆయన జన్మదిన వేడుకలు ప్రతి సంవత్సరం ఇంకా ఘనంగా నిర్వహిస్తామని తెలిపారు. అనంతరం స్థానిక భవిత్ పాఠశాలలో తెలుగుదేశం పార్టీ నాయకులు దోర్నాల అంజిరెడ్డి ఆధ్వర్యంలో పాఠశాలకు అవసరమైన ఫర్నీచర్‌ను జనసైనికులు హల్చల్ జహీర్, నాగార్జున యాదవ్, మదర్ వలిలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భవిత స్కూల్లోని విద్యార్థులకు ఏ ఆపద వచ్చినా, ఏ సమస్య వచ్చినా మీకు మేము ఉన్నామంటూ భరోసా కల్పించారు. తమకు సమాచారం అందిస్తే వెంటనే ఆ సమస్యకి పరిష్కారం అందిస్తామని స్కూల్ సిబ్బందికి తెలిపారు. ఈ కార్యక్రమంలో పొదిలి మండల తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి కాటూరి శ్రీనివాసులు, యాసీన్, కూటమి శ్రేణులు, జనసైనికులు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఘనంగా వైఎస్ఆర్ వర్ధంతి





(షణ్ముఖ వెలుగు, పొదిలి, సెప్టంబర్ 2)

స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్‌రెడ్డి 16వ వర్ధంతి వేడుకలు మంగళవారం వైసీపీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. మార్కాపురం అడ్డరోడ్డులో వైసిపి రాష్ట్ర అంగన్వాడి సెల్ కార్యదర్శి ఉడుముల వరలక్ష్మమ్మ ఆధ్వర్యంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి నాయకులు, పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. తదనంతరం విశ్వనాధపురం సెంటర్లో మాజీ కోఆప్షన్ సభ్యులు షేక్ మస్తాన్ వలి ఆధ్వర్యంలో మాజీ సీఎం వైఎస్ విగ్రహానికి పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పేదలకు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమాల్లో జిల్లా కార్యదర్శి గొలమారి చెన్నారెడ్డి, మాజీ ఎంపీపీ కోవెలకుంట్ల నరసింహారావు, మాజీ జడ్పిటిసి వి సాయిరాజేశ్వరరావు, మాజీ శివాలయం చైర్మన్ యక్కలి శేషగిరిరావు, మాజీ పట్టణ అధ్యక్షులు షేక్ రబ్బానీ భాష, మండల సేవాదళ్ అధ్యక్షులు వర్షం ఫిరోజ్, మాజీ సర్పంచ్ పులిగొర్ల శ్రీనివాస్ యాదవ్, మాజీ ఎంపీటీసీ దోర్నాల చిన్న నారాయణరెడ్డి, మైనార్టీ నాయకులు ముల్లా జాకీర్, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా వైఎస్ఆర్ వర్ధంతి వేడుకలు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 2)

15వ డివిజన్ అధ్యక్షులు వీసం బాలకృష్ణ ఆధ్వర్యంలో రామ్ నగర్ 10వ లైన్ బిలాల్ హోటల్ దగ్గర ఉన్న వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం వద్ద 16వ వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు పార్లమెంట్ పరిశీలకులు బత్తుల బ్రహ్మానందరెడ్డి, ఒంగోలు నియోజకవర్గ వైసీపీ ఇన్‌ఛార్జి చుండూరి రవిబాబు, నగర పార్టీ అధ్యక్షులు కటారి శంకర్, రాష్ట్ర కార్యదర్శులు కెవి రమణారెడ్డి, బొట్ల రామారావు, వెంకటేశ్వరరావు, జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు బొట్ల సుబ్బారావు, జిల్లా లీగల్ సెల్ అధ్యక్షులు నగరికంటి శ్రీనివాసరావు, కొత్తపట్నం ఎంపీపీ లంకపోతు అంజిరెడ్డి, నగర ప్రచార కమిటీ అధ్యక్షులు పిగిలి శ్రీనివాసరావు, ఆనం శ్రీనివాసులురెడ్డి, వాసుదేవరెడ్డి, గద్దె చైతన్య, జిలాని భాష, మొద్దు ప్రతాప్, ఇతర పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# 107 మంది లబ్ధిదారులకు రూ.88.38 లక్షల సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 2)

ఒంగోలు నగరంలోని పార్టీ కార్యాలయం నందు మంగళవారం 107 మంది లబ్ధిదారులకు 88 లక్షల 38వేల రూపాయల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు, ఉడ చైర్మన్ షేక్ రియాజ్, పట్టణ అధ్యక్షులు బండారు మదన్, జనసేన నాయకులు కంది రవిశంకర్‌లు లబ్ధిదారులకు అందజేశారు.

# ఎరువుల దుకాణాలపై జిల్లా వ్యాప్తంగా విస్తృత తనిఖీలు

## అక్రమాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవు

## జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 2)

ప్రకాశం జిల్లాలో ముమ్మరంగా సాగుతున్న వ్యవసాయ పనుల నేపథ్యంలో ఎరువులు, పురుగుమందులకు ఉన్న అధిక డిమాండ్‌ను ఆసరాగా చేసుకుని, కొంతమంది వ్యాపారులు యూరియా నిల్వలు చేసి బ్లాక్ మార్కెట్‌కు విక్రయిస్తూ రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్న నేపథ్యంలో ముందస్తుగా జిల్లా పోలీస్ శాఖ అప్రమత్తమై ఆకస్మిక తనిఖీలు చేపట్టింది. ప్రకాశం జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ ఆదేశాల మేరకు డీఎస్పీలు, సీఐలు, ఎస్ఐలు, వ్యవసాయ శాఖ అధికారుల సమన్వయంతో మంగళవారం జిల్లాలోని మొత్తం 121 ఎరువుల దుకాణాలు, ఎరువుల గూడెంలు, పిఏసిఎస్ గూడెంలు, పలు ప్రదేశాలలో ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో స్టాక్ నమోదు, పీఓఎస్ యంత్రాల్లో నమోదైన వివరాలు, పంపిణీ రిజిస్టర్లు, విక్రయ పత్రాలను అధికారులు సమగ్రంగా పరిశీలించారు. యూరియా నిల్వల పై ప్రత్యేక దృష్టి సారించి, అవి బ్లాక్ మార్కెట్‌కి వెళ్లకుండా అడ్డుకునేందుకు తగిన చర్యలు తీసుకున్నారు. దుకాణాల్లోని వాస్తవ నిల్వలు, పీఓఎస్ యంత్రాల్లో నమోదైన స్టాక్ మధ్య తేడాలు ఉన్నాయా అనే కోణంలో అధికారులు క్షుణ్ణంగా పరిశీలించారు. యూరియా సరఫరాలో ఎలాంటి అంతరాయం లేకుండా ఉండేందుకు, ఎరువుల నిల్వలు, పంపిణీ విధానాలను నిశితంగా పరిశీలించారు. ప్రతి ఎరువుల దుకాణం తమ స్టాక్ వివరాలను పీఓఎస్ యంత్రంలో ఖచ్చితంగా నమోదు చేయాలని, వాస్తవ నిల్వలు, రికార్డుల మధ్య ఎటువంటి తేడాలు ఉండకూడదని అధికారులు స్పష్టం చేశారు. భవిష్యత్తులో ఇలాంటి తేడాలు ఉన్నా చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. రైతులకు ఎరువులను ప్రభుత్వం నిర్దేశించిన ఎంఆర్‌పి (గరిష్ట చిల్లర ధర)కి మించి అదనంగా విక్రయించరాదని, అలా చేస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కృత్రిమ కొరత సృష్టించి, రైతులను ఇబ్బంది పెట్టే ప్రయత్నాలు మానుకోవాలని, సహృదయంతో వ్యవహరించి వారికి అవసరమైన ఎరువులను సకాలంలో అందించాలని హితవు పలికారు. రైతులు మోసపోవకుండా ఉండేందుకు, ప్రతి ఎరువుల బస్తా విక్రయానికి రసీదు ఇవ్వాలని పోలీసు అధికారులు సూచించారు. ఎరువులు, పురుగుమందుల విషయంలో ఏవైనా అక్రమాలు జరిగినట్లు గమనిస్తే, వెంటనే ప్రజలు దగ్గరలోని పోలీస్ స్టేషన్ లేదా వ్యవసాయ శాఖ అధికారులకు సమాచారం ఇవ్వాలి. అక్రమాలకు పాల్పడే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, రైతులకు పోలీసులు అండగా ఉంటామన్నారు. ఈ ఆకస్మిక దాడులు వ్యవసాయ రంగంలో పారదర్శకతను పెంచేందుకు, బ్లాక్ మార్కెట్ విక్రయాలకు అడ్డుకట్ట వేసేందుకు, రైతుల ప్రయోజనాలను కాపాడేందుకు దోహదపడతాయని పోలీసులు పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి తనిఖీలు కొనసాగిస్తామని హెచ్చరించారు.








# ప్రతి పంటను ఈ నమోదు చేయించుకోవాలి

## ఏఓ దేవిరెడ్డి శ్రీనివాసులు

(షణ్ముఖ వెలుగు, పొదిలి, సెప్టెంబర్ 2)

ఖరీఫ్ 2025లో సాగు చేస్తున్న ప్రతి పంటను ఈ- పంట నమోదు ప్రక్రియ లో నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి దేవిరెడ్డి శ్రీనివాసులు తెలిపారు. మంగళవారం ఆయన కొండాయపాలెం, మూగచింతల గ్రామాల్లో పొలం పిలుస్తుంది కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. వ్యవసాయ, ఉద్యాన, పట్టు పరిశ్రమ చెందిన పంటలు సామాజిక వనాలు సోషల్ ఫారెస్ట్ అయిన ఈ పంట నమోదు తప్పనిసరి అని ప్రభుత్వం కల్పించే వ్యవసాయ పథకాలు రాయితీలకు ఈ- పంట నమోదు ప్రామాణికమని దీని వలన రైతులకు ఉప యోగాలు ఉన్నాయని తెలిపారు. కంది పంటలో కలుపు విషయం లో తీసుకోవలిసిన సమగ్ర పంట యాజమాన్య పద్ధతులను గురించి వివరించారు. మరొక మచ్చల పురుగు గురించి తెలియజేశారు మరుక మచ్చల పురుగు గురించి తెలియజేశారు. ఈ పురుగు లార్వా ఆకు పూత, కాయలను గుచ్ఛంగా మార్చి లోపల గూడు చేసి పెరుగుతాయి లార్వా పువ్వు పిందె కాయల్లోనికి వెళ్లి వాటిని డొల్ల చేస్తుంది. కాయలను తొలిచి రంధ్రం వద్ద దీని రొట్టెలు ఉండును ఈ పురుగు ఎక్కువ కాలం గూడులో ఉండటం లేక కాయ లోపల పెరగడం వల్ల అదుపు చేయడం కష్టం అవును దీని నివారణకు లింగాకర్షణ బుట్టలు ఎకరానికి 10 చొప్పున పంట కంటే ఒక అడుగు ఎత్తులో అమర్చడం వల్ల మగ రెక్కల పురుగు ఆకర్షించడం ద్వారా పురుగు ఉధృతి తగ్గించుకోవచ్చును పురుగులు తిని పక్షులు వాడటానికి వీలుగా టీ ఆకారపు పగల కర్రలు పెట్టడం వల్ల వీటిపై పక్షులు కూర్చొని పొలంలోని పురుగులను తింటాయని, పైరు పైరు కళ్ళ దశకు రాకముందే నుండి జాగ్రత్త చర్యలు చేపట్టాలి పంట వేసిన 30 రోజుల నుండి ప్రతి 10 రోజులు ఒకసారి ఐదు శాతం వేప గింజల కషాయం లేదా వేప నూనె ఐదు మిల్లీలీటర్లు లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు ఆ గ్రామ రైతులు పాల్గొన్నారు.






# రైతులకు పిఎండిఎస్ పై అవగాహన

(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, సెప్టెంబర్ 2)

ఉలవపాడు మండలం మన్నేటికోటలో మంగళవారం రైతులతో ర్యాలీ నిర్వహించి పీఎండిఎస్ పై అవగాహన కల్పిస్తూ కార్యక్రమం ఏవో విజయ్ కుమార్ సార్ ఆధ్వర్యంలో ప్రకృతి వ్యవసాయం వారి పొలాలలో ప్రదర్శన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అక్కడ రైతులు ప్రధాన పంటకు ముందు పిఎండిఎస్ 20 నుండి 30 రకాల విత్తనాలు సాగు చేయడం జరుగుతుంది. ఎకరాకి 15 కిలోల విత్తనాలు చల్లుకోవాలి. దీని విలువ రూ.1000 వరకు ఉంటుంది. దీని వలన ఉపయోగాలు భూమిలో కార్బన్ శాతం పెరుగుతుంది నీటి నిలువ సామర్థ్యం పెరుగుతుంది ప్రధాన పంటకి పురుగులు తెగుళ్లు ఆశించకుండా భూమి ఆరోగ్యంగా ఉంటుంది వాతావరణ ఒడిదుడుకులు తట్టుకుంటుంది అని ఎం టి సునీత తెలియజేశారు. ఈ పీఎండీఎస్‌ను ప్రధాన పంట వేసే 50 రోజులు ముందు భూమిలో వేసుకొని 45 రోజుల తరువాత కలియ దున్నుకొని తరువాత ప్రధాన పంట వేసుకోవాలి. ఇలా ఒకటి నుండి ఐదు సంవత్సరాలు క్రమం తప్పకుండా వేస్తే భూమి బాగా గుల్లభారి ఆరోగ్యంగా ఉంటుందని ప్రకృతి వ్యవసాయ సిబ్బంది సునీత, రమేష్, వంశీ, అరుణ, రాజా, రైతులకు తెలియజేశారు.






# జగన్‌కి ఏమాత్రం ధైర్యం, కనీసబాధ్యత ఉన్నా అసెంబ్లీకి రావాలి

## ముఖ్యమంత్రి చంద్రబాబు సవాల్‌కు సమాధానం చెప్పాలి

## ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు

(షణ్ముఖ వెలుగు, వినుకొండ, సెప్టంబర్ 2)

వైకాపా అధ్యక్షుడు జగన్‌కు ఏమాత్రం ధైర్యం, కనీస బాధ్యత ఉన్నా త్వరలో జరిగే శాసనసభ సమావేశాలకు రావాలని, సీఎం చంద్రబాబు సవాల్‌కు సమాధానాలు చెప్పాలని ప్రభుత్వ చీఫ్‌విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. ప్రజాస్వామ్యంలో ఎంతో నమ్మకంతో ప్రజలు ఓటుతో ఎన్నుకున్న ప్రతినిధులు అసెంబ్లీకి రావడం ప్రాథమిక విధి అని, కానీ విపక్షనేత జగన్ మోహన్‌రెడ్డి సహా వైకాపాకి చెందిన 11 మంది ఎమ్మెల్యేలు అసెంబ్లీని పూర్తిగా దూరంగా ఉంచటం దురదృష్టకరమన్నారు. జగన్‌కు ముఖ్యమంత్రి సవాల్ నేపథ్యంలో మంగళవారం ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు. ప్రజల తరపున మాట్లాడటం, ప్రభుత్వ పనితీరు, అభివృద్ధి, సంక్షేమంపై చర్చించేందుకు అసెంబ్లీనే సరైన వేదిక అని. అలాంటి వేదికను వీరు గౌరవించకపోవడం వారిలో ప్రజాప్రతినిధిగా ఉండే కనీస నైతికత లేదని స్పష్టంగా చూపిస్తోందన్నారు. హామీల అమలు సహా ఏ అంశంపై చర్చకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని, సోషల్ మీడియాలో, సొంత పత్రికల్లో తప్పుడు ప్రచారాలు మాని వాటిపై మాట్లాడే ధైర్యం, విష యం ఉంటే అసెంబ్లీ వేదికను ఉపయోగించుకోవాలన్నారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు, పులివెందుల జెడ్పీటీసీ ఎన్నికలు, బాబాయ్ వివేకా హత్య కేసు ఏ అంశంపై అయినా సభలో చర్చకు రావాలన్నారు . ఇప్పటికే అసెంబ్లీకి రాకుండా బయట గల్లీల్లో రాజకీయాలు చేసే వ్యక్తికి ప్రజలకు ఏమి చేయగలడని జగన్‌ను చూసి జనం నవ్వుకుంటున్నారని ఎద్దేవా చేశారు. తనను ప్రజలకు పాస్‌లు జారీ చేయడం కాదు, వారి తరపున సభలో హాజరై సమస్యలను మాట్లాడటం నిజమైన నాయకత్వ లక్షణమని చురకలు వేశారు. ప్రజలు ఎన్నికల్లో ఓటు వేసి గెలిపించింది సభలో వారి తరపున గళం వినిపించాలని గానీ, పారిపోయే నాయకుల్ని చూడాలని కాదన్నారు. ఇకనైనా జగన్ సభకు రావాలని, అలాకాక మౌనంగా ఉంటే కూటమి ప్రభుత్వం మంచిపాలలను అంగీకరిస్తూ ప్రజలకు క్షమాపణలు చెప్పాలన్నారు. శాసనసభకు వచ్చి సమస్యలు లేవనెత్తడం, చర్చించడం ప్రతిపక్ష నేత ధర్మం అన్న జీవీ జగన్ దానిని కూడా పక్కనబెట్టి జగన్ రాజకీయ నాటకాలు ఆడుతున్నారని ప్రజలు గమనిస్తున్నారన్నారు.



# పోరాటశీలి, మానవతా విలువలకు

# నిలువెత్తు రూపం పవన్ కళ్యాణ్

## పవన్ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న చీఫ్ విప్ జీవీ, డీసీసీబీ ఛైర్మన్ మక్కెన

## పండ్లు, బ్రెడ్ పంపిణీ చేసి మొక్కలు నాటిన జీవీ, మక్కెన, జనసేన నాయకులు







(షణ్ముఖ వెలుగు, వినుకొండ, సెప్టంబర్ 2)

అసమాన పోరాటశీలి, మానతా విలువలకు నిలువెత్తు రూపం ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అని ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు కొనియాడారు. రాజకీయాలు, సేవా కార్యక్రమాలతో అనుక్షణం ప్రజలకోసమే ఆలోచించే మంచి మనసున్న ఆయనకు భగవంతుడు ఆయురారోగ్యాలు, మరిన్ని శక్తి సామర్థ్యాలు ఇవ్వాలని కోరుకుంటూ పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియ జేశారు. ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కల్యాణ్ పుట్టినరోజు వేడుకలను మంగళవారం వినుకొండలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చీఫ్ విప్ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు, జనసేన నాయకులు పాల్గొన్నారు. స్థానిక ప్రభుత్వాస్పత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్డు పంపిణీ చేశారు. ఆస్పత్రి ప్రాంగణంలో జనసేన నాయకులతో కలిసి జీవీ ఆంజనేయులు మొక్కలు నాటారు. కేక్ కట్ చేసి పవన్‌కల్యాణ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడిన చీఫ్‌విప్ జీవీ పవన్ లాంటి గొప్ప ఆశయాలున్న వ్యక్తికి దేవుడు ఎప్పుడూ తోడుగా ఉంటాడన్నారు. రాష్ట్రం బావుండాలి, అభివృద్ధిలో ముందుకెళ్లాలనే ఒకేఒక్క ఆకాంక్షతో నాటి వైకాపా దుర్మార్గాలు, అరాచకాలు, దౌర్జన్యాలకు ఎదురొడ్డి నిలిచారని, అక్రమ కేసులతో చంద్ర బాబుని జైల్లో పెట్టినప్పుడు కూడా పొత్తుతో ప్రకటన, అద్భుత పోరాటం చేశారన్నారు. తలసేమి యావ్యాధి బాధితుల కోసం నారా భువనేశ్వరి ఓ కార్యక్రమం తలపెడితే రూ.50లక్షలు విరాళంగా అందించి మానవత్వం చాటుకున్నారని.. అలానే ఎన్నో సేవాకార్యక్రమాలు చేపట్టారని తెలిపారు. ఈ రాష్ట్రానికి ఎన్డీయేనే రక్షగా, దిక్సూచీగా తలచి సీఎం చంద్రబాబుకి కుడిభుజంగా పని చేస్తున్నారన్నారు. పల్లెపండుగ పేరు మీద పంచాయతీరాజ్ మంత్రిగా తన బాధ్యతలు సమర్థంగా నిర్వహిస్తూ ఉపముఖ్యమంత్రి పదవికే వన్నె తెచ్చారని, ప్రజలు, రాష్ట్ర భవిష్యత్ కోసం అంకితభావంతో ఎన్డీయే కూటమి లక్ష్యాలు ముందుకు తీసుకెళ్తున్నారన్నారు. జీడీసీసీబీ ఛైర్మన్ మక్కెన మల్లికార్జునరావు మాట్లాడుతూ పవన్ కల్యాణ్ అంటేనే ప్రశ్నించే తత్వమని, రాష్ట్ర ప్రజలు, రైతుల పక్షాన నిలబడ్డారని చెప్పారు. రాజధాని రైతులు, పోలవరం ప్రాజెక్టు నిర్మాణంలో జాప్యం జరిగితే ప్రభుత్వాలు ఏమైనా సరే ప్రశ్నించేవారని తెలిపారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో ప్రజాస్వామ్యం ఇబ్బంది పడుతున్నప్పుడు బయటకు వచ్చి అనేకపోరాటాలతో అది ప్రజాస్వామ్య పాలనా? లేక రాక్షస పాలనా? అంటూ ప్రశ్నించారని పేర్కొన్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రి అయితేనే భవిష్యత్తులో రాష్ట్ర యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు వస్తాయనే మంచి ఆశయంతో కష్టకాలంలో అండగా నిలిచారని కొనియాడారు ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు కొనిజేటి నాగ శ్రీను రాయల్, కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# నగరంలో శానిటేషన్ డ్రైవ్





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టంబర్ 2)

ఒంగోలు నగరపాలక సంస్థ పరిధిలో గల 5 శానిటరీ డివిజన్‌ల యందు 5 జెసిబిలు, 10 ట్రాక్టర్లు సహాయంతో స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ ను నగరపాలక కమిషనర్ కె వెంకటేశ్వరరావు ఆదేశాలతో మంగళవారం మునిసిపల్ సిబ్బంది నిర్వహించారు. 1 వ శానిటరీ డివిజన్ పరిధిలో 60 అడుగుల రోడ్డు నందు పోతురాజు కాలువ నుండి ఆర్ టి సి బస్ స్టాండ్ వరకు, 2వ శానిటరీ డివిజన్ పరిధిలో పేర్నమిట్ట పాలకేంద్రం నుండి రాజీవ్ నగర్, 3వ శానిటరీ డివిజన్ పరిధితో 29వ డివిజన్ రాజపానగల్ రోడ్డు 13వ అడ్డ రోడ్డు నుంచి జయరాం హాల్, 4వ శానిటరీ డివిజన్ పరిధిలో భాగ్యనగర్ 5వ లైన్, రిమ్స్ ముందర వరకు, 5వ శానిటరీ డివిజన్ పరిధిలో 8వ డివిజన్ కరవాది డొంక పెద్ద కాలువ పూడిక, జంగిల్ క్లియరెన్స్, డేబ్రిస్ తీశారు. 9వ డివిజన్‌లోని పులివెంకట రెడ్డి కాలనీ, రాజీవ్ గృహకల్ప, ఇందిరమ్మ కాలనీ, కొప్పోలు నందు స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ నిర్వహించారు. అన్ని శానిటరీ డివిజన్‌ల యందు ఏఎల్‌ఓ స్ప్రే చేశారు. ఈ డ్రైవ్‌లో కమీషనర్ కోడూరు వెంకటేశ్వరరావు, అసిస్టెంట్ కమీషనర్, హెల్త్ ఆఫీసర్, శానిటరీ సూపర్వైజర్, శానిటరీ ఇన్స్‌పెక్టర్ల పర్యవేక్షణలో జరిగింది.

# ఘనంగా ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు





(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, సెప్టెంబర్ 2)

మండల కేంద్రమైన ఉలవపాడు సింగరాయకొండ బస్టాండ్ సెంటర్లో మంగళవారం ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలు కూటమి నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. తదనంతరం కేక్ కట్ చేసి ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన తెలుగుదేశం పార్టీ బిజెపి కార్యకర్తలు నాయకులు సారథ్యంలో విజయవంతం చేయడం జరిగింది ఈ ప్రోగ్రాం లో పాల్గొన్నవారు ఒక్కలగడ్డ అయ్యప్ప, సన్నీ బోయిన గంగాధర్, కందుల కిషోర్, మూలం రాజు, హేమంత్, పల్ల సురేష్, మర్రి భాస్కర్, సయ్యద్ మా భాష, వెంకటేష్ ,చిరితోటి గిరిబాబు రాచగల్లు శివకుమార్, తొట్టెంపూడి మాల్యాద్రి ,బాపనపల్లి పవన్ కుమార్, సన్నీబోయిన గంగాధర్ పాల్గొన్నారు.

# సూపర్ సిక్స్ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలి

## ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ





(షణ్ముఖ వెలుగు, వినుకొండ, సెప్టంబర్ 2)

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాల అమలుపట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని ప్రభుత్వ చీఫ్ విప్, సీనియర్ శాసనసభ్యులు జీవీ ఆంజనేయులు అన్నారు. మంగళవారం చీఫ్ విప్ కార్యాలయంలో మెప్మా ఉద్యోగులు, సిబ్బందితో సమావేశం నిర్వహించారు. సూపర్ సిక్స్ సక్సెస్ కావడంలో కీలక పథకమైన "స్త్రీ శక్తి" ఉచిత బస్సు సౌకర్యం పథకం సూపర్ సక్సెస్ అయిందన్నారు. దీనిలో తమ వంతు గా సీఎం చంద్రబాబు నాయుడుకు కృతజ్ఞతలు తెలపడానికి నియోజకవర్గస్థాయిలో మహిళలతో బహిరంగ సభ ఏర్పాటు చేయడం జరుగుతుందని మహిళలు సభను జయప్రదం చేయాలని కోరారు. తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, స్త్రీ శక్తి, తదితర ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు పట్ల అన్ని ప్రాంతాల్లో ప్రజల నుండి అద్భుతమైన స్పందన వస్తుందని, మెప్మా, వెలుగు సిబ్బంది ద్వారా గ్రామాల్లో ప్రతి ఇంటికి సూపర్ సిక్స్ పథకాలు అమలు తీసుకువెళ్లాలని కోరారు. సూపర్ సిక్స్ పథకాలతో పాటు నియోజకవర్గంలో అభివృద్ధి పథకాలు అందించిన ఘనత కూటమి ప్రభుత్వానికి దక్కిందన్నారు. నేడు రాష్ట్రంలో రైతులతోపాటు మహిళలు, యువత, కార్మికులు పెద్ద ఎత్తున వర్షం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. నియోజవర్గంలోని ప్రతి మహిళ ప్రభుత్వానికి అండగా నిలబడి స్త్రీ శక్తి బహిరంగ సభను విజయవంతం చేయాలని, అందుకు తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. సమావేశంలో మెప్మా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కాపు సంఘం ఆధ్వర్యంలో ఘనంగా జనసేనాని, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టంబర్ 2)

ప్రకాశం జిల్లా కాపు సంఘం అధ్యక్షుడు కొక్కిరాల సంజీవకుమార్ ఆధ్వర్యంలో జనసేన అధినేత, ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం కొణిదెల పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలు సందర్భంగా ప్రకాశం జిల్లా కాపు సంఘం కార్యాలయంలో కాపు ముద్దు బిడ్డ టి.డి.పి ఒంగోలు నగర అధ్యక్షుడు బండారు మదన్ ముఖ్య అతిథిగా పాల్గొని కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించి శు భాకాంక్షలు తెలియజేశారు. అనంతరం కాపు సంఘం నాయకులు మాట్లాడుతూ ఆయన అష్ట ఐశ్వర్యాలుతో, ఆయురారోగ్యాలతో, నిండు నూరేళ్ళు చల్లగా ఉండాలని ఆకాంక్షిస్తూ, ఆంధ్రప్రదేశ్ ప్రజల ఆకాంక్ష ఆశయాలను నెరవేరుస్తూ, మరెన్నో ఉన్నత శిఖరాలను అధిరోహిస్తూ ముందుకు సాగాలని, ఇలాంటి పుట్టిన రోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నరహరి సాంబయ్య, ఉమ్మడిశెట్టి శ్రీనివాసరావు, అయినాబత్తిన గోపికృష్ణ, మేకల నారాయణ, జేష్ఠ ప్రసాద్, కోటిపల్లి కృష్ణా రావు, ఇందుర్తి మస్తాన్ రావు, శెట్టి పాపారావు, నారపుశెట్టి రామమోహన్ రావు, బెల్లంకొండ సురేష్, పసుపులేటి వెంకట్రావు, విష్ణుమొలకల శేషారావు, పూల లక్ష్మీ నారాయణ, మేడిశెట్టి లక్ష్మీపతిరావు, లింగిశెట్టి సుబ్బారావు, శిరిగిరి శ్రీనివాసరావు, మిరియాల వెంకటేశ్వర్లు, శెట్టి సుబ్రహ్మణ్యం, సూరినేని పోలేరయ్య, పూటకూళ్ళ శ్రీనివాసరావు, టంగా ప్రసాద్, రేఖపల్లి వెంకట శ్రీనివాసరావు, రావెళ్ళ ఆంజనేయులు, పొత్తూరి రాజసులోచన, టంగా సంజీవరావు, మాచేపల్లి కృష్ణ, కోమటిగుంట్ల రాము, రావెళ్ళ రాఘవ, నూశెట్టి రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# పొన్నలూరులో ఎరువుల షాపులు తనిఖీ

(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, సెప్టెంబర్ 2)

మండల కేంద్రమైన పొన్నలూరులో మంగళవారం వ్యవసాయ అధికారి వి రాము ఆధ్వర్యంలో ఎరువులు షాపు తనిఖీ నిర్వహించారు. షాపులలో నిలువ పట్టికలో ఉన్న ఎరువుల నిల్వలను ధరలను పరిశీలించి భౌతికంగా ఈపాస్ మిషన్లో ఉన్న స్టాకును పరిశీలించారు. రాము మాట్లాడుతూ స్టాక్ బోర్డులో ఎంఆర్పి రేటు చూపించాలని రైతులకు తప్పనిసరిగా రసీదు ఇవ్వాలని తెలిపారు. ఎస్సై అనుకు మాట్లాడుతూ యూరియా డిమాండ్ ఎక్కువగా ఉన్నందున డీలర్లు రైతులకు అధిక ధరలకు అమ్మకూడదని అధిక రేట్లు అమ్మినట్లయితే కఠిన చర్యలు తప్పవని సూచించారు.





# జనసేన పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకల్లో ఎమ్మెల్యే ఇంటూరి



(షణ్ముఖ వెలుగు, కందుకూరు, సెప్టెంబర్ 2)

లింగసముద్రం మండలం లింగసముద్రం పంచాయతీలో జనసేన పార్టీ ఆధ్వర్యంలో పార్టీ అధ్యక్షుడు, ఉప ముఖ్యమంత్రి శ్రీ కొణిదెల పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కందుకూరు శాసనసభ్యులు, యువ నాయకులు శ్రీ ఇంటూరి నాగేశ్వరరావు హాజరై కేక్ కట్ చేసి, పవన్ కళ్యాణ్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఇంటూరి మాట్లాడుతూ, గత వైకాపా పాలనలో రాష్ట్రంలో జరిగిన అన్యాయాలు, అక్రమాలను ప్రజల్లోకి తీసుకువెళ్ళి, వైకాపా పాలనకు చరమగీతం పాడేందుకు, కూటమి ఏర్పాట్లలో చురుకైన పాత్ర పోషించి రాష్ట్ర పునర్నిర్మాణంలో కీలకంగా ఉన్న ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రజా జీవితంలో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని మనసారా ఆకాంక్షిస్తున్నామని అన్నారు. ముందుగా ఎమ్మెల్యేకి జనసేన పార్టీ, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. ఈ వేడుకల్లో జనసేన పార్టీ నాయకులు అంగులూరి నరసింహారావు, మండల అధ్యక్షుడు పూరిమెట్ల గురునాథం, గ్రామ అధ్యక్షుడు గాలంకి ప్రసాద్, పార్టీ నాయకులు బింకం శేషయ్య, బింకం నాగేంద్ర, అడపా నరసయ్య, ఉమ్మడిశెట్టి నాగేశ్వరరావు, కిలారి రమణయ్యతో పాటు యువత భారీగా పాల్గొన్నారు.







## ఘనంగా ఉపముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు

### జనసేనాని జన్మదిన వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి

### జనసేనానికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన మండల అధ్యక్షులు తాడిశెట్టి ప్రసాద్





(షణ్ముఖ వెలుగు, కంభం, సెప్టెంబర్ 2)

గిద్దలూరు నియోజకవర్గం కంభం మండలం జనసేన పార్టీ అధ్యక్షులు తాడిశెట్టి ప్రసాద్ ఆధ్వర్యంలో కంభం స్టేట్ బ్యాంకు ఎదురుగా ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలు శాసనసభ్యులు ముత్తుముల అశోక్‌రెడ్డి జనసేన పార్టీ ఇంచార్జి బెల్లంకొండ సాయిబాబు చేతుల మీదుగా జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేసి పేదలకు దుప్పట్లు పంపిణి చేశారు. తల్లి తండ్రి లేని పిల్లలకు బట్టల పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా కార్యదర్శి లంకా నరసింహారావు, జిల్లా సంయుక్త కార్యదర్శి కాల్వ బాలరంగయ్య, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ నారాయణ, జిల్లా కమిటీ పోగ్రామ్ కమిటీ సభ్యులు ఉదయగిరి మల్లికార్జున, సొసైటీ బ్యాంకు డైరెక్టర్ సందు వరలక్ష్మి, మండల ప్రధాన కార్యదర్శి లోకేష్, చెన్నకేశవుల సుబ్బారాయుడు, గ్రంధి శ్రీను, కోళ్ల రమణ, బీరల శంకర్, బాలరాజు, పాణ్యం వెంకట్, అజ్జు, బత్తిన విష్ణు, బీజేపీ, టీడీపీ పార్టీ జిల్లా, మండల, గ్రామ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## ఘనంగా మహానేత డాక్టర్ వైయస్ రాజశేఖర్‌రెడ్డి 16వ వర్ధంతి కార్యక్రమం







(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, సెప్టెంబర్ 2)

మండల కేంద్రమైన ఉలవపాడులో మహానేత డాక్టర్ వైయస్ రాజశేఖర్‌రెడ్డి 16వ వర్ధంతి కార్యక్రమం కందుకూరు నియోజకవర్గం ఇన్చార్జి బుర్ర మధుసూదన్ యాదవ్ ఆదేశాలతో మెయిన్ రోడ్ లోని రాజశేఖర్‌రెడ్డి విగ్రహం వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా వైఎస్ఆర్ విగ్రహానికి నివాళులర్పించి తదుపరి అన్నదాన కార్యక్రమం జరిగింది. ఉలవపాడు ప్రభుత్వ వైద్యశాలలోని రోగులకు బ్రెడ్లు, ఫ్రూట్స్ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు నన్న పోతురాజు, రాష్ట్ర వైఎస్ఆర్సిపి జాయింట్ సెక్రటరీ వెలిచెర్ల ధనకోటి, నియోజవర్గ యూత్ అధ్యక్షులు మద్దసాని నవీన్, నియోజకవర్గం పెన్షన్ విభాగం అధ్యక్షులు మర్లపాటి ఆదాం, ఎంపీపీ ప్రతినిధి మోహన్ బాబు, వైస్ సర్పంచ్ ప్రతినిధి కొత్త ప్రభాకర్‌రెడ్డి, మాజీ జడ్పిటిసి కోటు కోటిలింగం, పార్టీ నాయకులు చేజర్ల వెంకటరామిరెడ్డి, శ్రీనివాసరెడ్డి, వెలిచెర్ల చంద్రశేఖర్ , చింతం నిశాంత్ రెడ్డి, రఘురెడ్డి, వేమూరి వెంకన్న, అనురాధ, దస్తగిరి, బాలకోటయ్య, చంద్రమౌళి, తిరుపాలు, దాసరి రాము , సుబ్బారావు, సన్నిబోయిన సుధాకర్, మాధవరావు, చంటి, అంచుపోగు సురేష్, ఎద్దు శ్రీరాములు, సుల్తాన్, షాహుల్, వెంకటేశ్వర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వెల్డింగ్ డిజైన్ వర్కర్స్ యూనియన్ ఏర్పాటు

### చిన్న వ్యాపారులకు శుభపరిణామం

### ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు





(షణ్ముఖ వెలుగు, కందుకూరు, సెప్టెంబర్ 2)

కందుకూరు పట్టణంలోని ఇస్లాంపేట షాదీ ఖానాలో వెల్డింగ్ డిజైన్ వర్కర్స్ యూనియన్ ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ



చిన్న చిన్న మెకానిక్ షాపులు, వెల్డింగ్ వర్కులు, ఇతర చిన్న వ్యాపారాలు చేసుకునే వారందరికీ ఒకే ప్రాంతంలో వ్యాపారం చేసుకునేందుకు అనువైన స్థలాన్ని ఏర్పాటు చేయడానికి కృషి చేస్తానని తెలిపారు. పట్టణంలో ట్రాఫిక్ సమస్యల కారణంగా రోడ్లపై వ్యాపారం చేసే వారికి ఇబ్బందులు ఏర్పడుతున్నందున, వారి కోసం ప్రత్యేకంగా "ఆటోనగర్" పేరుతో ఒక కొత్త ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు. కందుకూరు పట్నంలోని ఆనందపురం గ్రామములో 1719 సర్వే నెంబరు భూభాగంలో సుమారు 100 ఎకరాల ప్రభుత్వ భూమి ఉందని, దానిని చిన్న వ్యాపారుల కోసం కేటాయించే దిశగా జిల్లా కలెక్టర్‌తో ఇప్పటికే చర్చించినట్లు ఎమ్మెల్యే వెల్లడించారు. ఈ ప్రక్రియ పూర్తి అయిన తర్వాత ప్రభుత్వంతో సమన్వయం చేసుకొని వ్యాపారులందరికీ సౌకర్యవంతమైన ప్రదేశాన్ని కల్పిస్తానని హామీ ఇచ్చారు. "ఒక్క చిన్న వ్యాపారి కూడా తన వల్ల నష్టపోకూడదు అన్న సంకల్పంతో పనిచేస్తున్నాను" అని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు గారు స్పష్టం చేశారు. యూనియన్ ఏర్పాటుతో అనుకోని ప్రమాదాల్లో కార్మికుల కుటుంబాలకు సహాయం చేసే మంచి సంస్కృతి ఏర్పడుతుందని అభిప్రాయపడ్డారు. అదే విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు , యువ నాయకుడు నారా లోకేష్ చిన్నచిన్న వ్యాపారస్తుల అభివృద్ధి కోసం అనేక ప్రోత్సాహకాలు అందిస్తున్నారని, వాటి ద్వారా మీరు కూడా లబ్ధి పొందాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వెల్డింగ్ డిజైన్ వర్కర్స్ యూనియన్ నాయకులు షేక్ అబ్దుల్ గఫూర్, షేక్ చాంద్ బాషా, కమిటీ సభ్యులు మరియు అనేకమంది కార్మికులు పాల్గొన్నారు. ఎమ్మెల్యే గారికి ఘన స్వాగతం పలికి, శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో వెల్డింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు షేక్ అబ్దుల్ గఫూర్, షేక్ చాంద్ బాషా, కమిటీ సభ్యులు, అనేకమంది కార్మికులు పాల్గొన్నారు. ఎమ్మెల్యే కి ఘన స్వాగతం పలికి, శాలువాతో సత్కరించారు.

## ఘనంగా డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ జన్మదిన వేడుకలు



(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం టౌన్, సెప్టంబర్ 2)

యర్రగొండపాలెం పట్టణంలో జనసేన పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన డిప్యుటీ సీఎం పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలలో యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి జన సైనికులకు తినిపించారు. కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ చేకూరి సుబ్బారావు, మండల జనసేన అధ్యక్షులు ఆకుల రమేష్, వేగినాటి శ్రీను, వెంగళ్‌రెడ్డి, మహేష్ నాయుడు, మల్లికార్జున, షేక్ ఖలీల్, కిషోర్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలు

(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, సెప్టెంబర్ 2)

డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు మండల కేంద్రమైన పొన్నలూరులో ఎలమందల మాల్యాద్రి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు అనుమోలు సాంబశివరావు మాట్లాడుతూ సినిమా రంగంలో అగ్ర నటుడుగా రాజకీయ జీవితంలో ప్రజల సేవలో ముందున్న జనసేన నాయకుడిగా డిప్యూటీ సీఎం గా పవన్ కళ్యాణ్ చేస్తున్న సేవలు మరువలేనని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి నాయకులు కర్ణ కోటిరెడ్డి, మండవ మురళీమోహన్, గంధం నరసయ్య, సింగయ్య, జనసేన నాయకులు రమేష్, మల్లికార్జున, తదితరులు పాల్గొన్నారు.



## వాడవాడలో వైఎస్ఆర్ కు ఘన నివాళి







(షణ్ముఖ వెలుగు, కందుకూరు, సెప్టెంబర్ 2)

దివంగత మహానేత జలయజ్ఞ ప్రదాత రైతు బాంధవుడు బడుగు బలహీన వర్గాల పేదల పాలిట పెన్నిధి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతి సందర్భంగా కందుకూరు నియోజకవర్గ వ్యాప్తంగా గ్రామ గ్రామాన మండలాల్లో పట్టణంలో ఘనంగా జరిగిన పలు సేవా కార్యక్రమాల్లో ఎంతో ఉత్సాహంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నాయి. మాజీ శాసనసభ్యులు నియోజకవర్గ ఇన్చార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ మండలాల్లో జరిగిన పలు కార్యక్రమాల్లో పాల్గొని డాక్టర్ వైఎస్ఆర్ దివ్య స్మృతికి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్సార్ అంటేనే సంక్షేమం గుర్తొస్తుందని పేదలను కంటికి రెప్పలా కాపాడిన తండ్రిలా మహానేత కనపడతారని కొనియాడారు. వైయస్సార్ కుమారుడుగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి అభివృద్ధిని సంక్షేమాన్ని సామాజిక న్యాయాన్ని అందించి తండ్రిని మించిన తనయుడు గా పేరు తెచ్చుకున్నారు అని అన్నారు. కందుకూరు పట్టణము మండలం అధ్యక్షులు షేక్ రఫీ ఈదర రమేషు వలేటి వారి పాలెం మండల అధ్యక్షులు అనుమోల లక్ష్మీనరసింహ లింగసముద్రం మండల అధ్యక్షులు నోటి వెంకటేశ్వర్ రెడ్డి,గుడ్లూరు మండల అధ్యక్షులు కాపులురి కృష్ణ, ఉలవపాడు మండల అధ్యక్షులు నన్నం పోతురాజు తదితరులు పలు సేవా కార్యక్రమాలను నిర్వహించారు ఈ కార్యక్రమంలో నియోజకవర్గ వైఎస్ఆర్సిపి నాయకులు రాష్ట్ర నాయకులు జిల్లా నాయకులు వైఎస్ఆర్ అభిమానులు జగనన్న అభిమానులు విరివిగా పాల్గొని వైయస్సార్ కు జోహార్లు అర్పించి ఘనంగా నివాళులర్పించారు.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com

## ఎరువుల దుకాణాల్లో పోలీసుల ఆకస్మిక తనిఖీలు

**వివరాలు వెల్లడించిన ఎస్ఐ రజియా సుల్తానా**



**(షణ్ముఖ వెలుగు, నాగులుప్పలపాడు, సెప్టంబర్ 2)** మండలంలోని ఉప్పుగుండూరు గ్రామంలో ఎరువుల దుకాణాల్లో ఎస్సై షేక్.రజియా సుల్తానా ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. జిల్లా ఎస్పీ ఏఅర్ దామోదర్ ఆదేశాల మేరకు, పోలీస్ ఉన్నతాధికారుల చూచనలతో మంగళవారం మండలంలోని పలు ఎరువుల దుకాణాల్లో ఆకస్మిక తనిఖీలు చేసినట్లు ఎస్ఐ రజియా సుల్తానా తెలిపారు. ఈ సందర్భంగా దుకాణాల డీలర్స్ దగ్గర ఉన్నటువంటి లైసెన్సులు, ఇన్ వాయిస్, భౌతిక నిల్వలు, స్టాక్ రిజిస్టర్, డిబిటి మిషన్‌లోని స్టాకును పరిశీలించినట్లు ఎస్ఐ తెలిపారు. ఈ మేరకు సరైన పత్రాలు లేకుండా అధికంగా ఎరువు మందులు స్టాక్ ఉంటే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని దుకాణాల యజమానులను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐతో పాటు నాగులుప్పలపాడు స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## చాకిచెర్ల, పెద్ద పట్టపుపాలెం గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం

**మండల వ్యవసాయ అధికారి డి విజయకుమార్**




**(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, సెప్టెంబర్ 2)** మండలంలోని చాకిచెర్ల, పెద్దపట్టపుపాలెం రైతు సేవా కేంద్రం నందు మంగళవారం పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి డి విజయ్ కుమార్ మాట్లాడుతూ ఖరీఫ్ 2025 సీజన్‌లో పడిన పంటలను ప్రతి రైతు పంట నమోదు చేయించుకోవాలి, కావున మండలంలో రైతులందరు తమ గ్రామంలోని రైతు సేవా కేంద్రంలో వ్యవసాయ సహాయకులను సంప్రదించి తాము ఏ పంట సాగు చేస్తే ఆ పంటను నమోదు చేయించుకోవాలని సూచించారు. చాకిచర్ల గ్రామంలో రైతులకు వరిలో వచ్చే పురుగులు, తెగుళ్ల గురించి తెలుపుతూ వాటి నివారణ చర్యలు తెలియజేశారు.

ఈ కార్యక్రమం లో వ్యవసాయం సహాయకులు పి స్వర్ణ, షైక్ షారూక్, గ్రామ రైతులు పాల్గొన్నారు.

# ఘనంగా దివంగత నేత వైయస్ రాజశేఖర్‌రెడ్డి వర్ధంతి వేడుకలు



**(షణ్ముఖ వెలుగు, పెద్దారవీడు, సెప్టంబర్ 2)** ప్రజా సంక్షేమ కోసం పాటుపడి ప్రజల గుండెల్లో స్థిరస్థాయిగా నిలిచిన వ్యక్తి రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి దివంగత నేత వైయస్ రాజశేఖర్‌రెడ్డి అని పెద్దారవీడు మండల కన్వీనర్ పాలిరెడ్డి కృష్ణారెడ్డి జడ్పిటిసి ఏరువ చలమారెడ్డి అన్నారు. పెద్దారవీడు మండల కేంద్రంలో రాజశేఖర్‌రెడ్డి వర్ధంతి కార్యక్రమం సందర్భంగా రాశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజలే దేవుళ్ళుగా భావించి ప్రజలకు కావాల్సిన అన్ని సౌకర్యాలను కల్పించిన మహా వ్యక్తి వైస్ రాజశేఖర్ రెడ్డి అన్నారు. రాష్ట్రంలో రైతులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా రైతుల పట్ల అన్ని సబ్సిడీ పథకాలను అమలు చేసిన ఘనత వైయస్ రాజశేఖర్రెడ్డి గాని అన్నారు. రెండు తెలుగు రాష్ట్రాలలో రైతుల కోసం ఎన్నో కష్టాలు అనుభవించి ఎన్నో ప్రాజెక్టను తెచ్చిన ఘనత రాజశేఖర్ రెడ్డి అన్నారు. పేద ప్రజలకు పింఛన్ ఆరోగ్యశ్రీ ఫీజు రిమెంబర్. ఉచిత కరెంటు వివిధ పథకాలను అమలు చేసి ప్రజల గుండెల్లో నిలిచిపోయాడన్నారు. నాన్నగారి ఆశయాలను సాధించాలని రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఎన్నో సంక్షేమ పథకాలు తీసుకువచ్చి రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడిపించిన ఏకైక వ్యక్తి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అన్నారు. రాష్ట్రంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులపై కార్యకర్తలపై అక్రమంగా కేసులు కట్టి జైలుకు పంపిస్తున్నారని. దీనిని ప్రజలు పూర్తిస్థాయిలో గమనిస్తున్నారన్నారు. రాబోయే ఎన్నికల్లో టిడిపి ప్రభుత్వానికి ప్రజలు బుద్ధి చెప్తా అన్నారు. ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ ఏరువ చలమారెడ్డి, మైనార్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ బుజ్జి, సర్పంచ్‌లు దుగ్గెం చెన్నమ్మ, ఆదినారాయణ యాదవ్, పొందుగుల వెంకటరెడ్డి, బలుసుపాటి నాగరాజు, కంచర్ల సుబ్బయ్య, యూత్ అధ్యక్షుడు దుగ్గెం దినేష్, సోషల్ మీడియా కన్వీనర్ సొంటి నాగార్జున రెడ్డి, సీనియర్ నాయకులు వల్లెల ఈశ్వర్‌రెడ్డి, డీలర్ వెంకటేశ్వర్లురెడ్డి, వెన్న పెద్ద పాలిరెడ్డి, మూల సత్యంరెడ్డి, చలిబింది నారాయణరెడ్డి, బొట్టు కోటిరెడ్డి, నందిరెడ్డి రఘునాథరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో ఘనంగా వైయస్సార్ వర్ధంతి వేడుకలు

**(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, సెప్టెంబర్ 2)** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి వేడుకలు మంగళవారం మండలంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా మాజీమంత్రి ఆదిమూలపు సురేష్, మండల వైఎస్ఆర్సిపి నాయకులు ,కార్యకర్తలు ఆయన





విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సురేష్ మాట్లాడుతూ రైతులకు ఉచిత విద్యుత్, రుణమాఫీ, 108 వైద్య సేవలు ప్రవేశపెట్టిన ఘనత ఆయనకే సొంతం అన్నారు. అలాగే మండలంలోని కే అగ్రహారం చెరుకూరు గ్రామంలో వైఎస్ఆర్ వర్ధంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి బెజవాడ వెంకటేశ్వర్లు, మండలం వైసిపి కన్వీనర్ దుద్దుగుంట మల్లికార్జునెడ్డి,పిల్లి తిరుపతిరెడ్డి, ఎంపీపీ మాధవరావు,గడ్డం మాల్యాద్రి, మాజీ కన్వీనర్ పలనాటి వెంకటేశ్వర రెడ్డి, మహేష్, ఉప కన్వీనర్ కాటా మల్లికార్జున , కాటా మాధవరావు, జ్యేష్ట వేణు, కర్ణ మస్తానదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులకు సైబర్ సెక్యూరిటీపై అవగాహన ఎన్ఎస్‌డీ ఆధ్వర్యంలో నిర్వహణ



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టంబర్ 2)** ఒంగోలులోని క్విస్ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులకు సైబర్ సెక్యూరిటీపై అవగాహన సదస్సును మంగళవారం నిర్వహించారు. నేషనల్ సెక్యూరిటీ డేటా బేస్ కి చెందిన ఎక్స్ పర్ట్స్ విద్యార్థులకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. ప్రకాశం జిల్లా సైబర్ క్రైమ్ చీఫ్ కౌన్సిలర్ కె. ప్రదీప్, బాపట్ల జిల్లా సైబర్ క్రైమ్ చీఫ్ కౌన్సిలర్ విద్యార్థులకు ఏపీకే ఫైల్స్, ఓటీపీ పుల్లింగ్, బెట్టింగ్ యాప్స్ మోసాల గురించి వివరించారు. వాట్సాప్, ఇన్ స్టా, ఫేస్ బుక్, మన బ్యాంకు ఖాతాలు, ఆధార్ డేటా తదితర ముఖ్యమైన డేటా చోరికి గురి కాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను విద్యార్థులకు వివరించారు. సైబర్ నేరగాళ్లు ప్రస్తుతం అనేక మోసాలకు పాల్పడుతున్నారని, వాటి నుంచి అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అనంతరం డేటా సెక్యూరిటీకి సంబంధించి విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. విద్యార్థులు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, విద్యార్థులకు ఉపయోగపడే ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయనమని క్విస్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ నిడమానూరి సూర్య కల్యాణ్ చక్రవర్తి, ఎగ్జిక్యూటివ్ వైస్ ఛైర్మన్ డాక్టర్ నిడమానూరి శ్రీ గాయత్రి అన్నారు. కార్యక్రమంలో క్విస్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వై.వి. హనుమంతరావు, ఎన్ ఎస్ ఎస్ డీన్ డాక్టర్ నవనీత కృష్ణ, సీఎస్ ఈ హెచ్ వోడీ డాక్టర్ బుజ్జిబాబు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## బాలానందంతో రేడియో కార్యక్రమాలతో బహుళ ప్రయోజనాలు



**(షణ్ముఖ వెలుగు, కంభం, సెప్టెంబర్ 2)** బాలనందం రేడియో కార్యక్రమాలతో బహుళ ప్రయోజనాలను,సంతోషాలను పొందవచ్చని ఎంఈఓ-2 శ్రీనివాసులు అన్నారు. స్థానిక పార్కు వీధి పాఠశాలలో మంగళవారం బాలానందం రేడియో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆకాశవాణి మార్కాపురం రేడియో స్టేషన్ ప్రకటనకర్త పి.వి నరసింహారావు పాఠశాల విద్యార్థులతో పాటలు, పద్యాలు, దేశభక్తి గీతాలను పాడించి రికార్డు చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు డి.వి.అరుణ వ్యాఖ్యాతగా వ్యవహరించి విద్యార్థులను పరిచయంచేస్తూ ప్రోత్సహించారు. ఇటువంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థులలో కళా నైపుణ్యాలు, సామాజిక అవగాహన పెంపొందుతాయని నిర్వాహకులు తెలిపారు.మార్కాపురం రేడియో స్టేషన్ ద్వారా 101.5 మెగా హెడ్జ్ పై ఆదివారం ఉదయం 9:30 కి బాలానందం కార్యక్రమాన్ని ప్రసారం చేయనున్నట్లు, రేడియో కార్యక్రమాలను వినడం ద్వారా పాఠశాల విద్యార్థుల ప్రతిభను పలువురికి పరిచయం చేయవచ్చని రేడియో కేద్రం అనౌన్సర్ పి.వి.నరసింహారావు అన్నారు.

## ఎరువుల దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎస్ఐ వేమన



**(షణ్ముఖ వెలుగు, పొదిలి, సెప్టంబర్ 2)** ఎరువు మందుల అక్రమ నిల్వల నేపథ్యంలో జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ ఆదేశాల మేరకు సీఐ టి వెంకటేశ్వర్లు సూచన ల ప్రకారం మంగళవారం ఎస్ఐ వి వేమన విశ్వనాథపురం ఆర్టీసీ డిపో ఎదురుగా ఉన్న పలు ఎరువుల దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ వేమన ఆయా షాపుల్లో రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిమితికి మించి దుకాణాల్లో యూరియా నిల్వలు ఉంచరాదన్నారు. దాంతో పాటు ప్రభుత్వ ధరలకు విరుద్ధంగా అమ్మకాలు నిర్వహిస్తే అటువంటి వారి పై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# వేగినాటి కోటయ్య సేవలు చిరస్మరణీయం

## టీడీపీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి గూడూరి ఎరిక్షన్ బాబు




**(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం టౌన్, సెప్టంబర్ 2)** యర్రగొండపాలెం పట్టణంలో స్వర్గీయ వేగినాటి కోటయ్య వర్ధంతి కార్యక్రమంలో యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు పాల్గొన్నారు. ముందుగా వేగినాటి కోటయ్య స్వగృహంలో వారి చిత్రపటానికి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పలకరించారు. అనంతరం పట్టణంలోని అంబేద్కర్ సెంటర్, ఎన్టీఆర్ సెంటర్ వద్ద గల వేగినాటి కోటయ్య విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. పంచాయతీ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన వర్ధంతి సభలో ప్రజలనుద్దేశించి కోటయ్య సేవలను కొనియాడారు. అనంతరం పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వేగినాటి కోటయ్య కుమారుడు వేగినాటి ఆత్మానంద శ్రీనివాస్ మార్కెట్ యార్డ్ చైర్మన్ చేకూరి సుబ్బారావు రైతు సంఘం అధ్యక్షులు చిట్యాల వెంగల్ రెడ్డి మంత్రు నాయక్ కంచర్ల సత్యనారాయణ గౌడ్ పోక వెంకటసుబ్బయ్య మరియు టీడీపీ కూటమి నాయకులు పాల్గొన్నారు.



